## రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

## వార్త

## జిల్లాలో 21మంది హెడ్ కానిస్టేబుళ్ల బదిలీలు

### -జిల్లా ఎస్పీ కోటిరెడ్డి



ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి : పోలీస్ స్టేషన్‌లలో 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న హెడ్ కానిస్టేబుల్‌లకు కౌన్సిలింగ్ ఏర్పాటు చేసి బదిలీలు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాతుతూ....హెడ్ కానిస్టేబుల్ అధికారులకు సీనియరిటీ లిస్ట్ ప్రకారం బదిలీలు చేయడం జరిగిందని హెడ్ కానిస్టేబుల్ అధికారులు విధినిర్వహణ,క్రమశిక్షణ నీట్ టర్న్ అవుట్‌లలో ఆదర్శంగా ఉండి,పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు న్యాయం అందేవిధంగా తమ కర్త్యవ్యాన్ని నిర్వర్తించాలని ప్రజలకు ఫిర్యాదుదారులకు పోలీస్ అధికారులకు అనుసంధానంగా ఉండాలని,పోలీస్ స్టేషన్ నిర్వహించే ప్రతి యొక్క వర్టికల్ పట్ల అవగాహన కల్గి ఉండాలని,బదిలీపైన ఇతర పోలీస్ స్టేషన్ వెళ్తే అక్కడి పరిస్థితులను వెంటనే గ్రహించి విధులు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ మురళీధర్,పరిగి డిఎస్పీ కరుణసాగర్,ఎఓ వందన,డిఎస్‌బి ఇన్స్‌పెక్టర్ రామకృష్ణ,డిపిఓ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ నిరసన సభను విజయవంతం చేయండి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి,తదితరులు

**ఇబ్రహీంపట్నం, మే 5, ప్రభాతవార్త:** ఈ నెల 8న జరిగే నిరుద్యోగ నిరసన సభను విజయవంతం చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.శుక్రవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు...రాష్ట్రంలో కేసిఆర్ పాలన నిరుద్యోగులకు శాపంగా మారిందని ఆరోపించారు.రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి కేసిఆర్ కుటుంబం రాబందుల్లా దోచుకుంటుందని అన్నారు.టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సభకు ముఖ్యఅతిథిగా ప్రియాంకగాంది పాల్గొంటుందని చెప్పారు. ఈ సభ ఎల్బీనగర్‌లోని సర్‌నగర్ స్టేడియంలో జరుగుతుందని వివరించారు.సమావేశంలో మార్కెట్ కమిటీ మాజి చైర్మెన్ గురునాథ్‌రెడ్డి,రాష్ట్ర నాయకులు మాంఖాల దాసు,మండల అధ్యక్షులు మస్కు నర్సింహ్మా,విజమూరి రాంరెడ్డి,ప్రేమాకర్ రెడ్డి,అకుల ఆనంద్ తదితరులున్నారు.

## హరితహారం నర్సరీలపై నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు

**కీసర,మే5,ప్రభాతవార్త:** హరితహారం నర్సరీలపై నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని డిఎల్‌పిఓ సుస్మిత హెచ్చరించారు.శుక్రవారం నర్సంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని నర్సరీ,చెత్త సేకరణ కేంద్రం,వైకుంఠధామం,డంపింగ్‌యార్డులను పరిశీలించారు.స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా తడి చెత్త,పొడి చెత్త గురించి పలు సూచనలు చేశారు.నర్సరీలో తయారు చేస్తున్న వర్మీ కంపోస్టు ఎరువును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్‌లు,దామోదర్,జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



నర్సరీలో మొక్కలను పరిశీలిస్తున్న డిఎల్‌పిఓ సుస్మిత

## జేపీఎస్‌ల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి

### - తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం
### - జేపీఎస్ పంచాయతీ కార్యదర్శులకు సంపూర్ణ మద్దతు
### - ముఖ్యమంత్రి కేసీఆర్ మీడియా స్వేచ్ఛను అనిచివేస్తున్నాడు



జేపీఎస్‌ల దీక్షకు మద్దతు తెలుపుతున్న కోదండరాం

**షాద్‌నగర్, మే 5, (ప్రభాతవార్త) :** నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వానికి ఎన్నో సేవలు చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గత 8రోజులుగా జేపీఎస్‌లు చేస్తున్న నిరసన దీక్షలకు తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం హాజరై వారికి మద్దతు తెలుపుతూ దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ఇచ్చిన హామీని పూర్తిగా విస్మరించారని ఆయన ఎద్దేవా చేశారు. నాలుగేళ్ల ప్రొబేషనరీ కాలాన్ని పూర్తిచేసుకున్న వారికి నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరణ చేయాలని, ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరించడంతో ఎంతో మంది జేపీఎస్ కుటుంబాలు వీధిన పడే పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం వెట్టిచాకిరి చేసేవారిగా పరిగణిస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పల్లెలో పచ్చదనం పరిశుభ్రతపై ప్రజలకు విశేష అవగాహన కల్పించి ఆయా గ్రామాలకు అవార్డులు, రివార్డులు వచ్చేలా చేసిన జేపీఎస్‌లను విస్మరించడం సిగ్గుచేటని అన్నారు. పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించి వారికి సరియైన న్యాయం చేయాలని ఆయన అన్నారు. పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లకు ప్రధాన ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు అన్ని మద్దతు తెలపాల్సిన అవసరం ఉందని, ఈ సమస్యపై హైదరాబాద్‌లో రాష్ట్ర వ్యాప్తంగా అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఇకనైనా ప్రభుత్వం దిగివచ్చి వీరికి సరియైన గుర్తింపు నిచ్చి సమాజంలో గౌరవంగా నిలదొక్కుకునే అవకాశం కల్పించాలని ఆయన కోరారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మీడియా స్వేచ్ఛను పూర్తిగా భ్రష్టుపట్టిస్తున్నారని, తమకు నచ్చని మీడియా సంస్థలను అనగదొక్కలని చూస్తున్నారని కోదండరాం మండిపడ్డారు. కేసీఆర్ అడుగడుగునా ప్రతిపక్షాలను, మీడియాను అనచివేతకు గురిచేస్తున్నారని అన్నారు. అదేవిధంగా షాద్‌నగర్ నియోజకవర్గంలో చేపట్టాల్సిన లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టును చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని ఆయన అన్నారు. గత ఎన్నికల హామీలో ఈ ప్రాంతానికి లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మిస్తానని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ దానిని పూర్తిగా విస్మరించారన్నారు.

దక్షిణ తెలంగాణ వైపు సాగు నీటి ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం మందకోడిగా వ్యవహరి స్తుందని, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులను వేగవంతం గా చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో నియోకవర్గంలోని అన్ని మండలాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, వారి కుటుంబ సభ్యులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించిన ట్రైనీ కలెక్టర్



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారితో కలిసి మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్ర,శిశు గృహ మరియు సఖి కేంద్రములను శుక్రవారం జిల్లా ట్రైని అసిస్టెంట్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ సందర్శించారు.ఎన్నెపల్లి అంగన్‌వాగీ కేంద్రాన్ని సందర్శించి అంగన్‌వాడీ కేంద్రంలో ఎంతమంది పిల్లలు నమోదు గురించి అంగన్‌వాడీ టీచర్‌ని అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రం ద్వారా క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు పరిశీలనలో భాగా కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం కోడిగుడ్ల నాణ్యతను,మరియు డైలీ మెనుచార్జ్ పరిశీలించారు.అంగన్‌వాడీలో నిర్వహిస్తున్న ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్,గర్భిణి బాలింతలకు అందిస్తున్న సదుపాయాలను జిల్లా సంక్షేమ అధికారిని అడిగి తెలుసుకోవడం జరిగింది.పిల్లల బరువులను తీసే యంత్రాలను పరిశీలించి ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లల్ని సమ్,మమ్ గుర్తించి వారికి బాలామృతం ప్లస్ అందిస్తున్న పౌష్టికాహారం ప్రాముఖ్యతను గురించి అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రం ద్వారా అందిస్తున్న వివిధ సర్వీసులను ఏ విధంగా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారో వివరాలను పరిశీలించారు.అనంతరం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిశు గృహను సందర్శించారు.దత్తతకు సంబంధించిన విషయంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారు.దత్తత కావలసినవారు ఆన్‌లైన్ ద్వారా వెబ్‌సైట్‌లో ఏ విధంగా నమోదు చేసుకుంటారో శాఖ అధికారిణి కేతావత్ లలిత కుమారి ట్రైనీ కలెక్టర్‌కు వివరించారు.ఇప్పటివరకు ఎంతమంది దత్తత ఇచ్చారు.దత్తత తీసుకునే వారు అనుసరించవలసిన నియామవళి ,దత్తత ఇచ్చిన వారిపట్ల తీసుకునే నిర్ణయాల గురించి తెలుసుకున్నారు.ప్రస్తుతం శిశు గృహాలో ఉన్న పిల్లలను చూసుకోవడానికి ఎంతమంది స్టాఫ్ పనిచేస్తున్నారని విషయాన్ని ట్రైనీ కలెక్టర్‌కు జిల్లా అధికారిణి వివరించారు.అనంతరం జిల్లా సంక్షేమ అధికారిణి లలిత కుమారి మాట్లాడుతూ...మహిళా శిశు సంక్షేమ శాఖ తరపున న్యూట్రిషన్ హెల్త్ ట్రాకింగ్ సిస్టం అనే యాప్ ద్వారా అన్ని సేవలను ఒకే గొడుగు కిందకు తీసుకురావడం జరిగిందని అంగన్‌వాడీ కేంద్రంలో అందిస్తున్నటువంటి సేవలను ఈ న్యూట్రిషన్ హెల్త్ ట్రాకింగ్ సిస్టం ద్వారా నమోదు చేయబడతాయి.అదే విధంగా ఈ న్యూట్రిషన్ హెల్త్ ట్రాకింగ్ సిస్టం ద్వారా రోజువారి పర్యవేక్షణ,నెలవారి సేవలు,ఆహార సరుకుల నివారణ/నిర్వహణ,అంగన్‌వాడీ సమాచారం,నివేదికలు,రిజిస్టర్లు మొదలైన వాటిని నమోదు చేసి మెరుగైన సేవలను నాణ్యమైన విధంగా లబ్ధిఆరులకు అందే విధంగా కృషి చేస్తున్నారని ట్రైని కలెక్టర్‌కు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం

### -పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి
### -హనుమంతసేవ..నేడు గరుడసేవ

**ఘట్‌కేసర్, మే 5, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లో శుక్రవారం శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణం కనులపండువలా జరిగింది. శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా వైశాఖ శుద్ధ పౌర్ణమి సందర్భంగా నిత్యహోమం, బలిహరణం తదితర పూజలు చేశారు. దేవాలయ ఆవరణంలో ప్రత్యేక అలంకరించిన మండపంలో శ్రీఅలివేల మంగ వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణాలు, భక్తుల గోవిందనామ స్మరణ మధ్య ఉత్సవ మూర్తులకు కళ్యాణం జరిపించారు. రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి విచ్చేసి కళ్యాణోత్సవంలో పాల్గొని స్వామికి వడిబియ్యం పోశారు. స్వామి, అమ్మవారికి మంత్రి మల్లారెడ్డి పట్టు వస్త్రాలు, తలంబ్రాలను ఊరేగింపుగా తీసుకువచ్చి సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి స్వామి కళ్యాణాన్ని తిలకించారు. ఆలయంలో స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, తీన్మార్ మల్లన్నలు విచ్చేసి కళ్యాణాన్ని వీక్షించి ఆలయంలో స్వామిని దర్శించుకున్నారు. దేవాలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఉదారి వేణుగోపాల్, ఆలయ ఈఓ ఎల్.భాగ్యలక్ష్మిలు కళ్యాణానికి విచ్చేసిన మంత్రి, ప్రజాప్రతినిధులు, నాయకులు, దాతలను శాలువాలతో సన్మానించారు. భక్తులు సాయంత్రం స్వామి, అమ్మవారికి ఉత్సవ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు హనుమంతసేవ నిర్వహించా రు. ఈసందర్భంగా నిరుడి లక్ష్మినర్సింహ్మా, నిరుడి మల్లేశ్, సాయిశరత్‌ల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. శనివారం ఉదయం స్వామి, అమ్మవారికి గరుడ సేవ జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమలో సర్పంచులు నిరుడి గీతా శ్రీనివాస్, ఒరిగంటి వెంకటేశ్‌గౌడ్, ఎంపిటిసి నిరుడి రామారావు, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, ఉపసర్పంచ్ కందుల రాజు, మాజీ సర్పంచ్ దేశం బాల్‌రాజ్‌గౌడ్, మాజీ ఎంపిటీసీ మేకల నర్సింగ్‌రావు, మాజీ ఉపసర్పంచ్ బొడ్డు నాగార్జున, కీసరగుట్ట డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, గడ్డిఅన్నారం మార్కెట్ మాజీ డైరక్టర్ పన్నాల కొండల్‌రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ నిరుడి అశోక్, వార్డుసభ్యులు బొడిగె శ్రీనివాస్‌గౌడ్, హరీష్, జంగయ్య, కృష్ణ, లత ప్రభాకర్, శశిరేఖ, నాగమణి, నాయకులు బుర్ర వెంకటేశ్, నిరుడి లింగం, ఉదారి దర్శన్, నిరుడి శంకర్, శివరాజ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



వెంకటాపూర్‌లో శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి కళ్యాణంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి



స్వామి, అమ్మవారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు తీసుకువస్తున్న మంత్రి మల్లారెడ్డి

## శంషాబాద్ శివారులలో కోడిపందాలు

### -8మంది అరెస్ట్



పోలీసుల అదుపులో పందెం రాయుళ్లు

**శంషాబాద్ మే5,ప్రభాతవార్త :** శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో కోడిపందాల స్థావరంపై ఎస్ఓటి పోలీసులు దాడి చేసి 8మంది కోడిపందాల రాయుళ్లను అరెస్ట్ చేశారు.గత కొంతకాలం నుండి ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్ పరిధి కొత్వాల్ గూడ,గగన్ పహాడ్ మధ్యగల ఆర్కె వెంచర్ ఎదురుగా ఉన్న శ్రీనివాస్ ఫామ్ హౌస్‌లో గుట్టు చప్పుడు కాకుండా నిర్వాహకులు కోడిపందాలు నిర్వహిస్తున్నారు. కోడిపందాలు ఆడుతున్నారని పక్కా సమాచారంతో దాడులు నిర్వహించిన శంషాబాద్ జోన్ ఎస్ఓటీ పోలీసులు,సిఐ సత్యనారాయణ,ఆధ్వర్యంలో ఎఎస్ఐ రవీందర్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ వెంకటరమణ,దాడులు నిర్వహించారు.ఎనిమిది మంది పందెం రాయులను అరెస్టు చేశారు.వారి వద్ద మూడు పందెం కోళ్లు, ఒకటి ఆర్గనైజర్ మరియు 23వేల నగదు స్వాధీనం చేసుకున్నారు.

## పట్టపగలే నాగారంలో చోరీ



నాగారంలో దొంగతనం జరిగిన ఇంట్లో చిందర వందర చేసిన వస్తువులు

**కీసర,మే5,ప్రభాతవార్త:** పట్ట పగలే నాగారం మున్సిపాలిటీలో చోరీ జరిగింది.కీసర క్రైం ఎస్ఐ మధు తెలిపిన వివరాల ప్రకారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని కమలాబాయ్ కాలనీలో రిటైర్డ్ ఏఎస్ఐ వెంకటయ్య శుక్రవారం యాదాద్రి జిల్లా భువనగిరి గ్రామంలో తమ బంధువుల ఇంట్లో పెండ్లి ఉండటంతో కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లారు.ఇంట్లో తమ బీరువాలో 4 తులాల బంగారం,2 లక్షల నగదును ఇంట్లో పెట్టి వెళ్లారు.కాగా పెండ్లికి వెళ్లి ఇంటికి తిరిగి రాగా గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి దొంగతనం చేశారు. త్వరలోనే దొంగలను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. కీసర పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నేరాల దర్యాప్తుకు క్లూస్ టీం ఆధారాలు కీలకం

### -నేర ప్రదేశాలల్లో సాంకేతిక పద్ధతులను అవలంభించాలి
### -సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర సూచన



సైబరాబాద్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించినసమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర

**చేవెళ్ల, మే 5, ప్రభాతవార్త :** నేరాలు జరిగినప్పుడు దర్యాప్తుకు క్లూస్ టీం ఇచ్చిన అధారాలే కీలకంగా ఉంటాయని సైబరాబాద్ కమీషనర్ స్టీఫేన్ రవీంద్ర సూచించారు.ఫింరగ్ ప్రింట్ యూనిట్ క్లూస్ టీం సిబ్బందితో గురువారం సైబరాబాద్ కమీషనర్ కార్యాలయంలో సమీక్ష సమాశం నిర్వహించారు.మాదాపూర్,శంషాబాద్, బాలానగర్ జోన్లకు నూతనంగా ఏర్పాటైన లా అండర్ అర్డర్ రాజేంద్రనగర్, మేడ్చల్ జోన్‌లోను ఫింగర్ ప్రింట్ క్లూస్ టీంలను ఏర్పాటు చేశామన్నారు. నేర జరగిన ప్రదేశం నుండి శాస్త్రీయ ఆధారాలసేకరణలో నాణ్యతను మెరుగుపరచడం కోసం క్లూస్ టీం ఫింగర్‌ప్రింట్ యూనిట్లను పటిష్టం చేశామన్నారు. శాస్త్రీయ దర్యాప్తులో సహాయపడటానికి కీలకమై ఆధారాలనుభద్రపరచడానికి సేకరించాడానికి,నిందితులకు శిక్షను నిర్ధారించడానికి వేగంగా సంఘటన స్థలానికిచేరుకోవాలన్నారు. నేరం జరిగిన ప్రదేశంలో అధారాల సేకరణలో నూతన సాంకేతిక పద్ధతులను అవలంబించాలన్నారు. కేసుల చేధనలో ఉత్తమ పనితీరుకనబర్చిన వారికి ఉత్తమ అవార్డులను అందజేశారు.డిసిపి క్రైం కల్మేశ్వర్ సింగేన్వర్, హైదరాబాద్ క్లూస్ టీం హెచ్ఓడి వెంకన్న, డిసిపిలు,ఎసిపిలు తదితరులు పాల్గోన్నారు.

## ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలి

### -రెవెన్యూ డివిజనల్ అధికారి అశోక్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ అశోక్‌కుమార్

**కొడంగల్,మే 5ప్రభాతవార్త** ఓటరు జాబితాలో చేర్పులు,మార్పులు,ఓటరు నమోదు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించాలని రెవెన్యూ డివిజనల్ అధికారి అశోక్‌కుమార్ పేర్కొన్నారు.శుక్రవారం స్దానిక ఎంపీడీఓ కార్యాలయంలో కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని బూత్‌స్దాయి నియోజకవర్గ తహాశీల్దార్‌లు,బూత్ స్దాయి సూపర్‌వైజర్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్డీఓ మాట్లాడుతూ... ఒక కుటుంబానికి సంభందించి ఆరుగురు ఓటర్లు ఉన్నచో ఇంటి నెంబర్‌ను విభజన చేసి కొత్త నెంబర్ నమోదు చేయుట,ఓటరు జాబితాలో చనిపోయిన వారి పేర్లు,రెండుసార్లు నమోదు చేయబడిన వారు పేర్లు వలస వెళ్ళినవారి పేర్లను స్థానిక విచారణ జరిపి నోటీసు జారీ చేసి తొలగించడం తదితర అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో దౌల్తాబాద్,దుద్యాల్,కొడంగల్ మండలాల తహాశీల్దార్‌లు,ఉప తహాశీల్దార్‌లు బి.కృష్ణయ్య,టీ.బిమయ్యగౌడ్, ఎం.శివకుమార్, ఎం.సురేష్, చాంద్‌పాషాలతో పాటు బూత్‌స్దాయి అధికారులు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమానాస్పదస్థితిలో బాలుడి మృతదేహం లభ్యం

### -హత్యనా..ప్రమాదమా..? కేసు దర్యాప్తు ముమ్మరం
### -తల్లిపై పాత్రపై అనుమానం

**ఘట్‌కేసర్, మే 5, ప్రభాతవార్త:** రెండు రోజుల క్రితం చెరువు వద్ద అదృశ్యమైన బాలుడి మృతదేహం డ్రైనేజీ మ్యాన్‌హోల్‌లో లభ్యమైన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ వి.అశోక్‌రెడ్డి, స్థానికుల కథనం ప్రకారం..ఈనెల 3న ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌కు చెందిన విద్యార్థి పల్లపు సంతోష్ (12) మంగళోనికుంట చెరువు వద్దకు వచ్చి నీటిలో గల్లంతయ్యాడని సమాచారం రావడంతో ఘట్‌కేసర్ పోలీసులు చెరువులో గాలింపు చర్యలు చేపట్టారు. సంతోష్ తల్లి లక్ష్మి అలియాస్ ఎల్లమ్మ తోడికోడలు వరలక్ష్మిలతో బాలుడు బట్టలు ఉతకడానికి చెరువు వద్దకు వెళ్లారు. చెరువు వద్ద ఆడుకుంటూ నీటిలో మునిగిపోయి ఉండవచ్చని తల్లి అనుమానం వ్యక్తం చేయడంతో జిహెచ్ఎంసీ డిఆర్ఎఫ్ బృందం, పోలీసులు, రాచకొండ రెస్క్యూ సిబ్బంది, గజ ఈత గాళ్ల సహాయంతో బాలుడి కోసం మంగళోనికుంటలో గాలించారు. గత రెండు రోజులుగా వెతుకుతున్నా బాలుడి శవం నీటిలో తేలకపోవడంతో సిబ్బంది చెరువు పరిసరాలను పరిశీలించారు. చెరువు సమీపంలోని వాసవీ వెంచర్‌లోని వరదనీటి డ్రైనేజీ మ్యాన్‌హోల్‌లో పోలీసులు సంతోష్ శవాన్ని గుర్తించారు. ఘట్‌కేసర్ సీఐ అశోక్‌రెడ్డి, ఎస్ఐ అశోక్‌లు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మొదట చెరువులో మునిగిపోయినట్లు సమాచారం రావడంతో గాలించినప్పటికి శవం లభ్యం కాకపోగా డ్రైనేజీ మ్యాన్ హోల్ శవం ఉండటంతో అనుమానాలు వ్యక్తం అవుతున్నారు. బుధవారం బాలుడి మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్న పోలీసులు శుక్రవారం డ్రైనేజీ మ్యాన్‌హోల్‌లో శవం లభ్యం కావడంతో అనుమానాస్పదమృతిగా కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుని తల్లి లక్ష్మి, తోడికోడలు వరలక్ష్మితలతో పాటు మరో ఇద్దరిపై అనుమానంతో పోలీసులు విచారించారు. సంతోష్‌కు మూర్ఛ రోగం కూడా ఉన్నట్లు తల్లి చెబుతుందని సీఐ తెలిపారు. సంతోష్ శరీరంపై ఏలాంటి గాయాలు లేకపోగా నీరు మింగి చనిపోయినట్లుగా పోస్టుమార్టమ్ ప్రాథమిక నివేదికలో వచ్చినట్లు తెలిపారు. మృతుని తండ్రి పల్లపు మహేశ్ గతంలో నగర శివారులో హత్యకు గురికాగా ఇప్పుడు కుమారుడు కూడా అనుమానాస్పదస్థితిలో మృతిచెందడంపై స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సంతోష్ మృతిపై అతని తల్లి ఎల్లమ్మ పాత్రపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఎనమిది నెలల క్రితమే ఎల్లమ్మ తల కుమారుడు సంతోష్‌తో పాటు కొండాపూర్‌కు వచ్చి ప్రభుత్వభూమి 257లోని పేదల కాలనీలో నివాసం ఉంటుందని, కొడుకు సంతోష్‌ను ఘట్‌కేసర్ జడ్పీబాలుర ఉన్నత పాఠశాలలో చేర్పించి చదువిస్తుందని స్థానికులు తెలిపారు. ఈమేరకు అనుమానాస్పదస్థితిలో బాలుడి మృతి కేసుగా నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ సీఐ అశోక్‌రెడ్డి పేర్కొన్నారు.


రంగంపేటలో రథోత్సవం దృశ్యం

## ఘనంగా శ్రీరంగనాయకస్వామి రథోత్సవం

**కొల్చారం, మే 5 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రంగంపేట గ్రామంలోని శ్రీరంగనాయకస్వామి ఆలయంలో రెండు రోజులుగా కళ్యాణోత్సవం, పూజా కార్యక్రమాలను గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. చివరి రోజైన శుక్రవారం రంగనాయకస్వామి రథోత్సవాన్ని కనులపండుగలా నిర్వహించారు. గ్రామంలోని పురవీధులగుండా రథం ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి దయతో ప్రజలు సంతోషంగా ఉండాలి

**డిసిసి అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి**

**రామాయంపేట మున్సిపాలిటీ, మే 5 ప్రభాతవార్త :** పెద్దమ్మ తల్లి దయవల్ల ప్రజలు సుఖ, సంతోషాలతో ఉండాలని కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం రామాయంపేట మున్సిపాలిటీలోని 7వ వార్డుల పరిధిలోని గొలిపర్తి గ్రామ శివారులో ఉన్న పెద్దమ్మ దేవాలయంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వార్సికోత్సవాలకు ఆయన హాజరై పెద్దమ్మతల్లికి పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ దేవాలయానికి వస్తున్నానని, దేవాలయం దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. భవిష్యత్‌లో దేవాలయ అభివృద్ధికి సహకరిస్తానని చెప్పారు. ఆ తల్లీ దయవల్ల ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు బాగా పండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పల్లె రాంచందర్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షులు శ్యామ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు చింతల యాదగిరి, ఎస్‌సి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు, 1వ వార్డు కౌన్సిలర్ బొర్ర అనిల్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బైరం కుమార్, రొయ్యల హరిప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, నాయకులు సుధాకర్, సత్యం, రాజు, సిద్దరాములు, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మధుగౌడ్, మర్కు సతీష్ సాగర్, భానుచందర్, శ్రీకాంత్, సల్మాన్, బొట్ల బాబు, గావు భాస్కర్, అషు, ఫిరోజ్, సమీర్, అమీజ్ పాల్గొన్నారు.

## 40వ రోజుకు చేరిన రెవెన్యూ డివిజన్ దీక్షలు


రిలే నిరాహార దీక్ష చేస్తున్న ముదిరాజ్ సంఘం రెండవ బెడ నాయకులు

**రామాయంపేట, మే 5 ప్రభాతవార్త :** రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటుచేయాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాటికి 40వ రోజుకు చేరుకున్నాయి. ఈరోజు ముదిరాజ్ సంఘం రెండవ బెడ నాయకులు, సభ్యులు పూర్తి మద్దతు తెలియజేసి రిలే దీక్షలో కూర్చున్నారు. అనంతరం అఖిలపక్షం నేతలు, ముదిరాజ్ సంఘం రెండవ బెడ పెద్దలు మాట్లాడుతూ 2001 వ సంవత్సరంలో ప్రస్తుత ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి రామాయంపేట నుండే జడ్పీటీసీగా పోటీ చేసిన సమయంలో అందరూ ఆమె వెంట నడిచి జడ్పీటీసీగా గెలిపించి రాజకీయ భవిష్యత్తునుఇస్తే...మా ముదిరాజ్ సంఘ సభ్యులను నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందన్నారు. ఇది ఇలాగే కొనసాగితే గెలిపించిన మాకు మిమ్ములను గద్దెదించడం తెలుసని, గుర్తుపెట్టుకోవాలని ముదిరాజ్ పెద్దలు ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులతో పాటు ముదిరాజ్ సంఘం పెద్దలు పుట్టిరాజు, ఎర్రం ఆంజనేయులు, పోచమ్మల అశ్విని శ్రీనివాస్, రొయ్యల పోచయ్య, అబ్రమైన గంగారాం, రొయ్యల కిషన్, భూమ సిద్దరాములు, భూమ మల్లేశం, పుట్టి సిద్దరాములు, మోతుకు రాజు, జలగడుగుల శ్రీనివాస్, జలగడుగుల గంగారాంతో పాటు ముదిరాజ్ సంఘం సభ్యులు హాజరయ్యారు.

### నేటినుంచి బొడ్మట్‌పల్లి శ్రీభద్రకాళీ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు

**టేక్మాల్, మే 5 ప్రభాతవార్త:** ఈనెల 6వ తేదీ నుంచి మే 13వ తేదీ వరకు టేక్మాల్ మండలం బొడ్మట్‌పల్లి గ్రామ శ్రీభద్రకాళీ సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు జరపనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పు బస్వరాజ్ పాటిల్ తెలిపారు. 6 తేదీ శనివారం అగ్నిగుండాలు, 7వ తేదీ ఆదివారం శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వాముల కళ్యాణోత్సవం, 8వ తేదీన గ్రామ దేవతలకు బోనాలు, 9వ తేదీన బండ్లు, 10 తేదీన కుస్తీలు, 11 తేదీన రథోత్సవం, 12వ తేదీన లంకదహనం, 13వ తేదీన పాచిబండ్లు తిరుగుట కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై మహోత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

## ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలి

**రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి**


పెద్దమ్మతల్లిని దర్శించుకున్న సునీతాలక్ష్మారెడ్డి

**వెల్దుర్తి, మే 5 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కలాన్‌శెట్టిపల్లి గ్రామంలో వెలసిన పెద్దమ్మ ఆలయాన్ని శుక్రవారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి సందర్శించి అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలన్నారు. ఆలయాలను దర్శించుకుంటే ప్రశాంతతతో పాటు ఆరోగ్యం బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సుధాకర్‌రెడ్డి, నర్సింలు, బాలేష్, సర్పంచి లత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సైతం పెద్దమ్మ ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## 11న సంగారెడ్డిలో నిరుద్యోగ మార్చ్

**-బిజెపి నేత ధరం గురువారెడ్డి**

**గజ్వేల్, మే 5 (ప్రభాతవార్త):** బిజెపి ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన సంగారెడ్డిలో నిర్వహించే నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలని బిజెపి సీనియర్ నాయకుడు ధరం గురువారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగుల పట్ల కెసిఆర్ ప్రభుత్వం చూపుతున్న సవతి తల్లిప్రేమ కారణంగా 30 లక్షల మంది యువతకు ఉపాధి లేదని, ఉద్యోగాలు రాలేదని అన్నారు. పటాన్‌చెరు, మెదక్ జిల్లాల్లో ఉన్న ప్రైవేట్ పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉపాధి కల్పించడంలేదన్నారు. రాష్ట్రం వస్తే లక్షలాది మంది యువతకు ఉద్యోగాలు వస్తాయని, పేదల బ్రతుకులు బాగుపడతాయని ప్రాణత్యాగం చేసిన ఇషాంత్‌రెడ్డి ఆత్మఘోష వేలాది గొంతుకలతో వినిపించడానికి సంగారెడ్డి వేదిక అవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతు కుటుంబంలో పుట్టడం శాపంగా మారిందని, కష్టాల కడగళ్ల బాధల నుండి రైతుల బతుకులు బాగు చేస్తానని పేదోళ్ళకు బంగారు తెలంగాణ అందిస్తానని మోసం చేసిన సిఎం కెసిఆర్ తన కుటుంబంలో నలుగురికి ఉద్యోగాలు కల్పించాలని ఎద్దేవ చేశారు. ఈనెల 11న జరిగే మార్చ్‌కు నిరుద్యోగులు పెద్దఎత్తున తరలిరావాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సమీక్ష

**-డిసిఎంఎస్ వైస్‌చైర్మన్,శామీర్‌పేట సొసైటీ చైర్మన్ రామిడి మధుకర్‌రెడ్డి**
**-ఐదు కేంద్రాల నిర్వాహకులతో,వ్యవసాయ అధికారులతో సమీక్షించిన వైనం**
**- 8వ తేదీన ఐదు కేంద్రాలు ప్రారంభం..?**


శామీర్‌పేట వ్యవసాయదారుల సేవా సహకార కేంద్రంలో వ్యవసాయ అధికారులతో, వరిధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో ఏర్పాట్లపై సమీక్షించిన శామీర్‌పేట సొసైటీ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి,పాల్గొన్న సిఇఓ వి.నర్సింలు, తదితరులు


శామీర్‌పేట వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు విక్రయించుకున్న వరిధాన్యం దృశ్యం (ఫైల్‌ఫోటో)

**శామీర్‌పేట, మే 5, ప్రభాతవార్త**

శామీర్‌పేట వ్యవసాయదారుల సేవా సహకార సంఘం (సొసైటీ) ఆధ్వర్యంలో ఐదు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నందున, మండలాల వ్యవసాయ అధికారులతో, రెవెన్యూ అధికారులతో, ఆయా కేంద్రాల నిర్వాహకులతో డిసిఎంఎస్ వైస్‌చైర్మన్, శామీర్‌పేట సొసైటీ చైర్మన్ డా.రామిడి మధుకర్‌రెడ్డి సమీక్షించారు. శుక్రవారం సాయంత్రం శామీర్‌పేట వ్యవసాయదారుల సేవా సహకార సంఘం (సొసైటీ) కార్యాలయంలో వ్యవసాయ అధికారులతో,రెవెన్యూ అధికారులతో, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో వరిధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏర్పాట్ల విషయంపై వారితో చర్చించి సమీక్షించారు. ఈ సందర్భంగ శామీర్‌పేట సొసైటీ చైర్మన్ డా.రామిడి మధుకర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీన శామీర్‌పేట సొసైటీ పరిధిలోని గ్రామాల్లో ఐదు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించటానికి ఏర్పాట్లకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర మంత్రి మల్లారెడ్డిని కలిసి కేంద్రాలను ప్రారంభించటానికి ఆహ్వానించటం జరుగుతుందని అన్నారు. అయితే గతంలో శామీర్‌పేట సొసైటీ పరిధిలో కేవలం శామీర్‌పేట వరిధాన్యం కొనుగోలు కేంద్రం, అలియాబాద్‌లో వరిధాన్యం కొనుగోలు కేంద్రం (సబ్‌సెంటర్)లలో రెండు చోట్లనే వరిధాన్యం కొనుగోలు చేయటం జరిగిందని, సంఘం పరిధిలో ఉన్న కేశవరం, లక్ష్మాపూర్, ఉద్దెమర్రి గ్రామాల్లో డిసిఎంఎస్ వారు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుంచి వరిధాన్యంను కొనుగోలు చేసే వారని అన్నారు. అయితే ఈ సారి నుంచి శామీర్‌పేట సొసైటీ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల రైతుల నుంచి శామీర్‌పేట సొసైటీ ఆధ్వర్యంలోనే ఈ సంఘం ద్వారానే ఐదు కేంద్రాలు శామీర్‌పేట, అలియాబాద్, కేశవరం, లక్ష్మాపూర్, ఉద్దెమర్రి గ్రామాలలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు రైతుల నుంచి ఈ సొసైటీ ద్వారానే వరి ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు ఆయన వివరించారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహణకు సంబంధించి తగు సూచనలు, సలహాలు ఇవ్వటం జరిగిందన్నారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ఇబ్బందులు పడకుండ అన్ని ఏర్పాట్లు చేయటం జరుగుతుందని, దీనికి సంబంధించి కేంద్రాల వద్ద తగు ఏర్పాట్లు చేస్తామన్నారు. రైతులకు వరిధాన్యం కొనుగోలు కోసం ముందుగానే ఖాళీ బస్తాలు ఇవ్వాల్సి ఉంటుందని, ఆ తరువాత వరిధాన్యం తీసుకవచ్చి ఈ కొనుగోలు కేంద్రాల్లో రైతులు విక్రయించుకోవటం జరుగుతుందని చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ వరిదాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అనుమతించిందని అన్నారు. వరి ధాన్యం విక్రయించుకున్న రైతులకు ప్రభుత్వం మద్దతు ధరతో రైతుల ఖాతాలో జమచేస్తుందని చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి పేర్కొన్నారు. శామీర్‌పేట సొసైటీ పరిధిలోని రైతులు అందరు కూడ సంఘం పరిధిలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకోవాలని, కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో శామీర్‌పేట మండల వ్యవసాయ అధికారి సిహెచ్ రమేశ్, మూడుచింతలపల్లి మండల వ్యవసాయ అధికారి ఎం.కృష్ణవేణి, ఎఇఒ జ్యోతి, ఎంసిపల్లి ఆర్ఐ స్వర్ణలత, శామీర్‌పేట సొసైటీ సిఇఓ వి.నర్సింలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పుస్తెలు, మెట్టెల వితరణ

**చిన్నశంకరంపేట, మే 5, ప్రభాతవార్త:** మండల పరిధి గజగట్లపల్లి గ్రామానికి చెందిన రెడ్డి కిష్టమ్మ, యాదగిరి కూతురు పూజ వివాహనికి సర్పంచి అవుసుల మీనారవీందర్ పుస్తెలు, మెట్టెలను శుక్రవారం అందించారు. గ్రామంలోని ప్రతి ఆడపడుచు వివాహనికి పుస్తెలు, మెట్టెలను అందిస్తానని మీనా రవిందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్, నరేష్‌గౌడ్, యాదగిరి, గిర్కల యాదగిరి, వెంకటయ్య, మురళి తదతరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న మేకల కనకయ్య

**మర్కుక్, మే 5 (ప్రభాతవార్త):** జగదేవ్‌పూర్‌లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న పెద్దమ్మతల్లి పండుగ వేడుకల్లో రాష్ట్ర సేవారత్న అవార్డు గ్రహీత మేకల కనకయ్యముదిరాజ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనను మండల ముదిరాజ్ సంఘం నాయకులు శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదాన్ని అందించారు. అనంతరం గంగతెప్ప కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రాగుల రాజు, కుల పెద్దలు రాజయ్య, కృష్ణ, నర్సింలు, చంద్రయ్య, నాయకులు కొంపల్లి శ్రీనివాస్, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కోనమైన బాలయ్య, యూత్ అధ్యక్షుడు రాగుల శ్రీకాంత్, సభ్యులు సుధాకర్, కనకయ్య, బాల్‌నర్సయ్య, సడాల కరుణాకర్, ఉపసర్పంచ్ తీగుళ్ళ బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎడ్లబండ్ల ఊరేగింపు

**మర్కుక్, మే 5 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని వరదరాజ్‌పూర్ గ్రామంలో గల వరదరాజస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం గ్రామ పురవీధుల్లో ఎడ్ల బండ్ల ఊరేగింపు నిర్వహించారు. ఆలయం నుండి ప్రధాన రహదారి గుండా హనుమాన్ దేవాలయం వరకు డప్పుచప్పుళ్ళ మధ్య ఊరేగింపు కొనసాగింది. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గ్రామంలో జరిగిన ఎడ్లబండ్ల ఊరేగింపు, జాతరను వీక్షించడానికి మండల పరిధిలోని శ్రీనివాస్‌పూర్, ఎర్రవల్లితో పాటు వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అప్పాల ప్రవీణ్, ఆలయ చైర్మన్ గోపాలకృష్ణ, పూజారులు వరదాచారి, పురుషోత్తంచారి, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు బస్‌పాస్‌ల అందజేత

**వర్గల్, మే 5(ప్రభాతవార్త):** ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితమని నాచారం గ్రామ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నాచారంకు చెందిన 22 మంది దివ్యాంగులకు ఆయన సొంత ఖర్చులతో బస్ పాస్‌లను ఆర్టీసీ సిబ్బంది స్వాతి జయేందర్‌రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ప్రజా శ్రేయస్సు కోసమే ఆర్టీసీ బస్సులు నడిపిస్తుందని, ఇందులో ప్రయాణం సురక్షితమని, ప్రజలకు ఆర్టీసీ అందించే రాయితీలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆర్టీసీ ప్రజల అవసరాలకు బస్సులను అద్దెకు ఇస్తుందని అన్నారు.

## గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి

**చిన్నశంకరంపేట, మే 5, ప్రభాతవార్త:** గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జడ్పీసీఈవో శైలేష్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధి గవ్వలపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిభిరాన్ని పరిశిలించారు. శిబిరం వద్ద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో మొక్కలను పరిశీలించి ఎండిపోయిన మొక్కలస్థానంలో కొత్తవి నాటి,వాటికి ట్రీ గార్డును ఏర్పాటు చేయాలని సూచించారు. పల్లె ప్రకృతి వనం,నర్సరిని పరిశీలించి పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. గ్రామాధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఎంపీడీవో ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి తదితరులున్నారు.

## కేసిఆర్ పథకాలు దేశంలోనే ఆదర్శం : టీ.ఎన్

కంటోన్మెంట్,మే 5 ప్రభాతవార్త: రాష్ట్రంలో సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్ తెలిపారు. కంటోన్మెంట్ 1వ వార్డు చిన్నతోకట్టలో నివాసం ఉంటున్న రుక్మిణికి మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కును శుక్రవారం టీ.ఎన్.చేతుల మీదుగా అందజేశారు.

## లైన్‌మెన్‌ను ప్రశంసించిన ఎస్.ఇ.రవి

అడ్డగుట్ట,మే 5 ప్రభాతవార్త: సికింద్రాబాద్ మారేడ్‌పల్లి ట్రాన్స్‌కో సెక్షన్‌లో లైన్‌మెన్‌గా పనిచేస్తున్న లైన్‌మన్ వి.రాజరమేశ్ విధి నిర్వాహనలో సేవలను గుర్తించి ట్రాన్స్‌కో సూపరిండెంట్ రవికుమార్ ప్రశంసించారు. గత 5 రోజుల క్రితం కురిషిన బారీ వర్షం, ఈదురు గాలులతో చెట్లు విరిగాయి దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. విధి నిర్వాహణలో ఉన్న రాజ రమేశ్ కూలిన చెట్లను యుద్ధప్రాతిపదిన తొలగించి విద్యుత్ తీగలకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా చర్యలు చేపట్టారు. దీంతో ఎస్.ఇ, వినియోగదారులు లైన్‌మెన్‌ను ప్రశంసించారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి**

**కొండపాక, మే 5, ప్రభాతవార్త :** రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని డిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కొండపాక, సిర్సనగండ్ల, మర్పడ్గ, అంకిరెడ్డిపల్లి, బందారం గ్రామాల్లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపిపి ర్యాగళ్ల సుగుణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యన్ని మద్దతు ధర చెల్లించి ప్రభుత్వ కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బిఎస్ మండల కో ఆర్డినేటర్ ర్యాగళ్ల దుర్గయ్య, సర్పంచ్‌లు గూడెం లక్ష్మారెడ్డి, ఎమల్ల రజిత, ఎంపిటిసిలు పత్తి ఆంజనేయులు, నందాల శ్రీనివాస్, నాయకులు మంచాల కనకరాములు, అరుట్ల కనకయ్య, ఉప సర్పంచ్‌లు అరె భాస్కర్, జలిగామ నర్సింగరావు, చిరంజీవి, ఐలయ్య, రమేష్, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బందారం గ్రామానికి చెందిన నీల క్రిష్ట గత కొంత కాలం క్రితం మృతి చెందగా ఆయన భార్య నీల లక్ష్మికి రూ॥ 10 వేలు ఆర్థిక సహాయన్ని డిసిబి చైర్మన్ అందించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, మే 5 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాతూరు గ్రామానికి చెందిన గుర్రాల చంద్రయ్య కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మల్లేశ్‌ముదిరాజ్ ద్వారా విషయం తెలుసుకున్న ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డిలు మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.20వేల ఆర్థిక సహాయం అందించారు. వీరితో పాటు నాయకులు గుర్రాల శ్రీను, ఉప్పరి కృష్ణ, నర్సింలు, భాస్కర్, కుమార్, కృష్ణ, కనకయ్య, రమేష్, ఉన్నారు.

## నీటిశుద్ధి కేంద్రాన్ని ప్రారంభించిన ప్రతాప్‌రెడ్డి

**వర్గల్, మే 5 (ప్రభాతవార్త):** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందించడానికి వర్గల్ మండల జెడ్‌పిటిసి బాలుయాదవ్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. జెడ్‌పిటిసి బాలుయాదవ్ తల్లి మామిండ్ల నర్సమ్మ జ్ఞాపకార్థం మండల పరిధిలోని గుంటిపల్లిలో ఏర్పాటుచేసిన నీటిశుద్ధి కేంద్రాన్ని శుక్రవారం ప్రతాప్‌రెడ్డి స్థానిక సర్పంచ్ హనుమంతు, జెడ్‌పిటిసి బాలుయాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ కలుషిత నీటితో గ్రామీణ ప్రజలు వ్యాధుల బారిన పడకుండా నీటిశుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలు, అభివృద్ధికి నోచుకోని కాలనీలు, దళిత గిరిజనులు నివసించే ప్రాంతాలు లక్ష్యంగా నీటి శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జెడ్‌పిటిసి బాలుయాదవ్ మాట్లాడుతూ త్వరలోనే వర్గల్ మండలకేంద్రంలో మరో నీటిశుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో పాటు విడతల వారీగా మండలంలో అవసరమైన చోట నీటిశుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.

## "భారత ధమ్మ పార్టీ " ఆవిర్భావం

హైదరాబాద్, మే 5,ప్రభాతవార్త: బడుగు బలహీనవర్గాలకు రాజ్యాధికారమే లక్ష్యంగా "భారత ధమ్మ పార్టీ "లక్ష్యమని భారత ధమ్మ పార్టీ అధ్యక్షులు మెట్టు గంగారాం అన్నారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ ఎ.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సాప శివరాములు నేతతో కలిసి పార్టీ అవిర్భవాన్ని ప్రకటించి మెనిఫెస్టో విడుదల చేశారు. ఈసందర్భంగా గంగారాం మాట్లాడుతూ అటుదేశంలో ఇటు రాష్ట్రంలో దళితులు,గిరిజనులు, బిసిలు రాజకీయంగా వెనకబాటుకు గురవుతున్నారన్నారు. ఆయా సామాజిక వర్గాల్లో సంఘాలు ఉన్నప్పటికీ ఐక్యం చేయడంలో విఫలమవుతున్నాయని తమ పార్టీ ఆధ్వర్యంలో అందరికీ ఐక్యం చేసి బడుగు బలహీనవర్గాలకు రాజ్యాధికారం తెచ్చే దిశగా పోరాటం చేస్తామన్నారు. బుద్ధ జయంతి రోజు తమ పార్టీని ఆవిర్భవించడం పట్ల గంగారాం హర్షం వ్యక్తం చేశారు.

### బిహార్‌లో కులగణనపై హైకోర్టు స్టే ఇవ్వడం బిసిలను కించపరచడమే

హైదరాబాద్, మే 5,ప్రభాతవార్త: బిహార్ రాష్ట్రంలో కులగణనపై పాట్నా హైకోర్టు స్టే ఇవ్వడం బిసిల మనోభావాలను కించపరచడమేనని బిసి విద్యార్థి సంఘం కేంద్రకమిటీ అధ్యక్షులు తాటికొండ విక్రంగౌడ్ అన్నారు. ఈమేరకు శుక్రవారం మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు. 2021లో జరాగాల్సిన జనాభా లెక్కలు కరోనా కారణంగా పలు ధఫాలుగా వాయిదా పడిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు గణాంకాలు సేకరించే అధికారం ఇచ్చామని చెప్పడంతో మొదటగా బిహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ బిసికులగణన చేయడానికి నిర్ణయం తీసుకున్నారన్నారు. దీన్ని జీర్ణించుకోలేని కొందరు ప్రభుత్వంపై పిటిషన్ దాఖలు చేయడంతో కులగణాంకాలు చేయవద్దని న్యాయమూర్తులు స్టేఇవ్వడం దురదృష్టకమరమన్నారు. కులగణన చేస్తే బిసిలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాల్సి వస్తుందని కొంతమంది అగ్రకుల పార్టీలు చేస్తున్న కుట్రగా అభివర్ణించారు.కేంద్రప్రభుత్వం స్పందించి తామే కులగణన చేస్తామని ప్రకటించాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని విక్రంగౌడ్ హెచ్చరించారు.

## కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**శివ్వంపేట, 5 ప్రభాతవార్త:** మండల పరిధిలోని శభాష్‌పల్లి గ్రామంలో శుక్రవారం కంటివెలుగు కార్యక్రమాన్ని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి సర్పంచి రంగపల్లి పార్వతిసత్యంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటివెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాన్నారు. సర్పంచి పార్వతిసత్యం కోరిక మేరకు శభాష్‌పల్లి గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, స్వరూపనరేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, సర్పంచులు బాబురావు, బాలమణినరేందర్, బోళ్ల భారతిభిక్షపతి, సర్పంచుల ఫోరం రాష్ట్రఅధ్యక్షుడు భూమన్నయాదవ్, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యం, నర్సాపూర్ కౌన్సిలర్ అశోక్‌గౌడ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు జి.శ్రీనివాస్‌గౌడ్, నాయకులు కొడకంచి శ్రీనివాస్‌గౌడ్, కృష్ణారావు, నాగేశ్వర్‌రావు, జగన్‌రెడ్డి, ఆకుల శ్రీనివాస్, రవినాయక్, ముక్తాబాయి, వైద్యాధికారిణి డాక్టర్ ప్రియాంక, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డల వివాహానికి పుస్తెలు మెట్టెలు అందజేత

**కొల్చారం, మే 5 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వరిగుంతం గ్రామానికి చెందిన ఎల్లప్పగారి పార్వతి, శేఖర్ దంపతుల కుమార్తె నిరోజ, రాంపూర్ గ్రామానికి చెందిన కాశం రాములు, సునీత దంపతుల కుమార్తె నీరజల వివాహానికి రాష్ట్ర బీజేపీ నాయకులు రఘువీరారెడ్డి శుక్రవారం పుస్తె మెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## పేదింటి వధువులకు పుస్తెలు, మెట్టెల బహూకరణ

**నర్సాపూర్ రూరల్, మే 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని లింగాపూర్ గ్రామానికి చెందిన బ్యాగరి మహేశ్ కూతురు శిరీషా వివాహానికి బిజెపి నేత రఘువీరారెడ్డి శుక్రవారం పుస్తెలు, మెట్టెలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షుడు బోయిని రాజు, లింగాపూర్ గ్రామ ఉప సర్పంచ్ ఎరుకలి లక్ష్మయ్య, చాకలి యాదగిరి, బోయిని నర్సింలు తదితరులు పాల్గొన్నారు. అలాగే, నర్సాపూర్‌లోని 11వ వార్డులో గల శ్రీలక్ష్మినగర్ కాలనీకి చెందిన చిత్తారి సాలయ్య కూతురు మమత వివాహానికి ఆయన పుస్తెలు, మెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి బూత్ అధ్యక్షుడు మందుల సాయబు, పట్టణ ప్రధాన కార్యదర్శి బాదె బాల్‌రాజు, సిద్దిరాములు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి

**-ఎమ్మెల్యే మదన్‌రెడ్డి**


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**వెల్దుర్తి, మే 5 ప్రభాతవార్త:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి ఆర్థికంగా ఎదగాలని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు.శుక్రవారం మమమ్మద్‌నగర్ తండాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మదన్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందన్నారు. ప్రస్తుతం వాతావరణ మార్పులతో వర్షాలు కుస్తున్నాయని, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించిన రైతులకు వారి ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నరేందర్‌రెడ్డి, శ్రీధర్‌గుప్త, సర్పంచి సీతా నాయక్, ఐకేపీ ఏపీఎం శంకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలి

**నర్సాపూర్, మే 5, ప్రభాతవార్త:** ఈ నెల 11న సంగారెడ్డిలో బిజెపి ఆధ్వర్యంలో నిరుద్యోగ మార్చ్‌ను నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జీ సింగాయిపల్లి గోపి, మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ తెలిపారు. శుక్రవారం నర్సాపూర్‌లోని బిజెపి కార్యాలయంలో వారు మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వం పేపర్ లీకేజీలతో నిరుద్యోగులతో చెలగాటమాడుతుందన్నారు. పేపర్ లీకేజీలో బాధ్యులైన దోషులను పట్టుకోవడంలో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. పేపర్ లీకేజిలకు బాద్యులైనవారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ నెల 11న సంగారెడ్డిలో నిరుద్యోగ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి బిజెపి నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాపగారి పెద్ద రమేశ్‌గౌడ్, నాయకులు రఘువీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సురేశ్, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు పాపగారి చిన్న రమేశ్‌గౌడ్, కౌన్సిలర్లు బుచ్చేష్‌యాదవ్, రాజేందర్, యాదగిరి, నాయకులు బాల్‌రెడ్డి, కొత్త శ్రీనివాస్‌గుప్త, పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ పాల్గొన్నారు.

### సమగ్ర అంశాలను అందించేందుకు నివేదిక

శామీర్ పేట మే5,ప్రభాతవార్త : కాంతర్ నిర్వహించిన సమగ్ర పరిశోధన నివేదిక ఫలితాలను గూగుల్ న్యూస్ ఇనిషియేటివ్ వెల్లడించింది.భారతీయ భాషలు-దేశంలో డిజిటల్ వార్తల వినియోగదారుని అవగాహన అనే శీర్షిక కలిగిన ఈ నివేదిక,దేశంలోని ఆన్‌లైన్ భారతీయ భాసా వార్తల వినియోగదారుని విభిన్న వార్తల కంటెంట్ వినియోగ ప్రాధాన్యతలు,ప్రవర్తనలను సంగ్రహిస్తుంది.స్థిరమైన ఆఫరింగ్‌లను రూపొందించుకునేందుకు విలువైన వినియోగదారునితో ఎలా అనుసంధానం కావాలనే అభిప్రాయాలను కోరుకునే ప్రచురణకర్తలు మరియు ప్రకటనదారుల కోసం సమాచారంతో కూడిన సమగ్ర అంశాలను అందించేందుకు లక్ష్యాన్ని ఈ నివేదిక కలిగి ఉంది.సమీక్షకు స్పందించిన వారిలో 15ఏళ్లకు పైబడిన ఎస్‌సిఎస్,ఎబిసి మరియు డిఈ విభాగాలకు చెందిన వారు ఉండగా వినియోగదారులకు సంబంధించిన సమగ్ర అభిప్రాయాలను వీరు పంచుకున్నట్లు తెలపారు.

## ఉచిత వైద్య శిబిరం

**చిన్నశంకరంపేట, మే 5, ప్రభాతవార్త:** లేబర్ కార్డు ఉన్న కార్మికులు 10వ తేదిన గవ్వలపల్లి చౌరస్తాలో ఉచిత వైద్య నిర్వహించనున్నట్లు కార్మిక విభాగం మండల అధ్యక్షుడు రాజు ఒక ప్రకటనలో తెలిపారు. రోగులకు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేస్తారని, కార్మికులు దినిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# వ్యవసాయ రంగంలో అద్భుత ఫలితాలు సాధిస్తున్న సర్కార్

**ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

**వర్గల్, మే 5 (ప్రభాతవార్త):** వ్యవసాయ రంగంలో అద్భుత ఫలితాలు సాధిస్తున్నట్లు అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తునికి ఖాల్సా,వేలూరు, నెంటూరు గ్రామాలలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, జెడ్‌పిటిసి బాలుయాదవ్, ఎంపిపి లతారమేష్‌గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, పార్టీ మండలఅధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి, రైతు బంధుఅధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు సంధ్యా జాని, పాపిరెడ్డిలతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ ప్రత్యేక కృషి ఫలితంగా పెద్ద ఎత్తున ప్రాజెక్టుల నిర్మాణాలు చేపట్టడంతో ఖరీఫ్‌లో కోటి 47 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడిసాధించి రికార్డు సృష్టించినట్లు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం సహకరించనప్పటికీ అన్నదాతను అన్ని రకాలుగా ఆదుకోవాలనే లక్ష్యంతో సిఎం కెసిఆర్ మొండి వైఖరితో ఖజానా నుండి నిధులు కేటాయిస్తూ రైతులు పండించిన పంటలను నేరుగా కొనుగోలు చేయిస్తున్న ఘనత సిఎం కెసిఆర్ దక్కించుకున్నట్లు తెలిపారు. ఉచిత విద్యుత్, రైతుబంధు వంటి పథకాలతో అన్నదాతలు సంతోషంగా ఉండగా, వారు ఆర్థికంగా పురోగతి సాధించాలన్నదే సిఎం కెసిఆర్ లక్ష్యమని చెప్పారు. ముఖ్యంగా అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటుందని, దేశానికి అన్నం పెట్టే స్థితికి చేరుకున్న తెలంగాణ రైతులు ధన్యులని అన్నారు.

గత ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేశాయని, అందుకు భిన్నంగా సిఎం కెసిఆర్ చర్యలు తీసుకొని వారి జీవితాల్లో వెలుగులు నింపినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర అభి వృద్ధి, సంక్షేమం పట్టని ప్రతిపక్ష పార్టీలు అన్న దాతల సంతోషాన్ని జీర్ణించుకోలేక పోతున్నట్లు ఎద్దేవ చేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్య క్షుడు బాల్‌రెడ్డి, రైతుబంధు చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసిలు జనార్ధన్, షాదుల్లాగౌడ్, నాయకులు విద్యాకుమార్, యాదగిరిగౌడ్, నాగరాజు, నర్సింలు, స్వామి, వీరాగౌడ్, మండల వ్యవసాయ అధికారి శేషశయన, సీఈఓ జితేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం



బాధితురాలికి చెక్కు అందజేస్తున్న శ్రీనివాస్ యాదవ్

**తలకొండపల్లి మే5,ప్రభాతవార్త :** సిఎం సహాయనిధి పేదలకు వరంగా మారిందని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన గౌడ లక్ష్మమ్మ భర్త జంగయ్యకి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో మంజూరైన 24వేల రూపాయలను సిఎం సహాయనిధి చెక్కును శ్రీనివాస్ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరూ సిఎం సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు నరేందర్ గౌడ్, దస్తగిరి, జంగయ్య, బాల కుమార్ గౌడ్, మస్కు వెంకటయ్య, పర్వతాలు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

**బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం**

మండల పరిధిలోని మదాయపల్లి గ్రామానికి చెందిన భాద్రమోని చెన్నయ్య మరణించారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలకిష్టయ్య, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సత్యం గౌడ్, శేఖర్, యాదయ్య, శ్రీశైలం, నిరంజన్, భగవంతు, తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ వికటించి వ్యక్తి మృతి

**తలకొండపల్లి మే5,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన నరేష్ రెడ్డి ఆపరేషన్ వికటించి మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి రాంపూర్ గ్రామానికి వెళ్లి నరేష్ రెడ్డి మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పారు. ఐక్యత ఫౌండేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మాయవతి ఎస్సీవర్గీకరణపైన ప్రకటన చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పిఎస్ నాయకులు

**తలకొండపల్లి మే5,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్ కేంద్రగా ఎమ్మార్పిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ....7వ తేదిన జరిగే బిఎస్పీ సభ వేదికగా షెడ్యూల్డ్ కులాల వర్గీకరణపైన బిఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయవతి సానుకూలతను తెలియజేయాలని బాబా సాహెబ్ అంబేద్కర్ సాధించిన రిజర్వేషన్ల ,సమాజంలో ఉన్న అట్టడుగు వర్గాలకు చేరే విధంగా సామాజిక న్యాయం కోసం ఎస్సీలలో వర్గీకరణ అవసరం అని దళిత పక్షాన ఉంటానన్నా బహుజన సమాజ్ పార్టీ వర్గీకరణను వ్యతిరేకించడం దళితులకు అన్యాయం చేయడం ద్రోహం చేయడం అవుతుందని ఇకనైనా వర్గీకరణపైన వారి వైఖరిని స్పష్టంగా తెలియజేయాలని ఎమార్పిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తుడం కిరణ్ మాదిక, జిల్లా కో కన్వీనర్, కిరణ్ పూలే, ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు, శ్రీకాంత్, ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు, నాయకులు శ్రీను, అంజి, శంకర్, భాస్కర్, రాజు, సురేష్, గిరి, కుమార్, అజయ్, సందీప్, అదేశ్, రాజు, మహేష్, పాల్గొన్నారు.

## శృతిలయ కల్చర్ అకాడమి ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎపిపి కమ్లి మొత్యనాయక్, జడ్పీటిసి దశరథ్‌నాయక్, ప్రజాప్రతినిధులు

**కడ్తాల్,మే 05 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శృతిలయ కల్చర్ అకాడమ అధ్యక్షులు చిత్త రంజన్‌దాస్ అధ్యక్షతన వేసవి శిక్షణ శిబిరం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి కమ్లిమొత్యనాయక్, జడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్, గ్రామ సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డి, పోతుగంటి శంకర్, సంఘ సేవకులు పాపిశెట్టి రాము ముఖ్య అతిథులు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. పిపి కమ్లి మొత్య నాయక్, జడ్పీటిసి దశరథ్‌నాయక్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి వారి అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్న శృతిలయ కల్చర్ అకాడమి సేవలు ప్రశంసనీయం. కల్వకుర్తి నియోజకవర్గంలో 8 క్యాంపులో 1050 మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం చాలా గొప్ప విషయమన్నారు. వేసవి శిక్షణ పొందుతున్న విద్యార్థులు చదువుతో పాటు జీవిత నైపుణ్యాలు, నైతిక విలువలు ఆటపాటలతో విద్యార్థులకు పలు అంశాలపై శిక్షణ ఇస్తున్న శృతిలయ కల్చర్ అకాడమిని అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఐక్య వేదిక అధ్యక్షులు ఎర్రోళ్ల రాఘవేందర్, అకాడమి సలహాదారులు తిరుపతిగౌడ్, అకాడమి ఇంఛార్జిలు నాగదేవత, స్వాతి విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్ల ర్యాలీలో పాల్గొనేందుకు తరలిన శంకర్‌పల్లి బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా సభ్యులు

**శంకర్‌పల్లి, మే 5, ప్రభాతవార్త :**
బుద్ధ భగవానుని 2667వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో శుక్రవారం 200కార్ల శాంతి మహార్యాలీలో శంకర్‌పల్లి బుద్ధిష్ట్ సోసైటి ఆఫ్ ఇండియా శంకర్‌పల్లి శాఖ సభ్యులు బయలుదేరారు. ఈస ందర్భంగా బీఎస్ఐ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ మర్పల్లి ఆశోక్ మాట్లాడుతూ...మనం సంతోషంగా ఉండాలంటే కోరికలను తగ్గించుకుని, అసూయ ద్వేషాలను విడనాడి ఇతరుల పట్ల ప్రేమతో, దయాతో, జాలి కరుణతో ఉన్నట్లయితే అంతులేని ఆనందాన్ని సొంతం చేసుకోగలుగుతామన్నారు. బుద్ధ భగవానుడు ఎల్లప్పుడు శాంతిని కోరేవారన్నారు. ఈకార్యక్రమంలో రాములు, నాగభూషణం, రవీందర్, రాజు, లింగం, వికాష్, చైతన్య, సురేష్, అర్చన, బాలామణి, పుష్పలత, విజయ, లక్ష్మి, అరుణ తదితరులు పాల్గొన్నారు. కాగా కార్ల ర్యాలీ హైదరాబాద్ నుండి నాగార్జునసాగర్ వరకు కొనసాగిందన్నారు.



ర్యాలీగా తరలివెళ్లిన సభ్యులు

# పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించండి

**-టిపిసిసి సభ్యులు అయిల్ల శ్రీనివాస్‌గౌడ్**



పిసిసి సభ్యులు శ్రీనివాస్‌గౌడ్‌కు వినతి పత్రం అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

**కడ్తాల్,మే 05 ప్రభాతవార్త :**
కందుకూరు డివిజన్ పరిధిలోని 5 మండలాలకు సంబంధించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కడ్తాల్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న 8వ రోజు సమ్మె కార్యక్రమానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా ముదిరాజ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సభావత్ బిచ్యానాయక్‌తో కలిసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా 9300ల మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు ఎనిమిది రోజులుగా శాంతియుతంగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె విషయాన్ని ప్రభుత్వం దృష్టికి వెళ్లినా స్పందించకపోవడం బాధాకరమన్నారు. సమ్మె కారణంగా పల్లెల్లో పరిశుభ్రత లోపించిందన్నారు. గ్రామాల్లో సమస్యలు పేరుకుపోతున్నాయన్నారు. ఉద్యోగం ఇచ్చినప్పుడు మూడేళ్లకు పర్మిమినెంట్ చేస్తామన్న ప్రభుత్వం నాలుగెళ్లైనా పర్మినెంట్ చేయకుండా మాట తప్పిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం జెపిఎస్, ఓపిఎస్ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలని శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. అనంతరం జెపిఎస్, ఓపిఎస్‌లను రెగ్యులరైజ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇవ్వాలని పార్టీ హై కమాండ్ దృష్టికి తీసుకెళ్లాలని శ్రీనివాస్‌గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యదర్శుల సమస్యలను పరిష్కరించేందుకు ఉద్యోగాలు క్రమబద్ధీకరించే వరకు కాంగ్రెస్ పార్టీ తపున వత్తిడిచేస్తామని పార్టీ మద్దతు ఉంటుందని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు జహంగీర్‌బాబా, యాదయ్యగౌడ్, రామ్‌చందర్‌నాయక్, యాదయ్య, శ్రీనునాయక్, టిపిఎస్‌ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు జావీద్, ప్రసాద్, రమేష్ 5 మండలాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## తెలంగాణ భరోసా సభ గోడ పోస్టర్ విడుదల



తెలంగాణ భరోసా సభ గోడపోస్టర్‌ను విడుదల చేస్తున్న బిఎస్పి పార్టీ రాష్ట్ర కార్యదర్శి విజయ్‌ార్య, తదితరులు

**మొయినాబాద్,మే 5, ప్రభాతవార్త :**
పోరాడిసాధించుకున్న తెలంగాణ రాష్ట్రం పోరాడినవారిదికాకుండా, కొందరిచేతుల్లోకి బంధిగా మారిందని, బిఎస్పి పార్టీ రాష్ట్ర కార్యదర్శి విజయార్య క్షత్రియ అన్నారు, ఎంతో మంది విద్యార్థుల ఆత్మబళిదానంతో వచ్చిన తెలంగాణ కొంత మంది చేతుల్లోమాత్రమే బంది అయిన తెలంగాణ రాష్టాన్ని అందరిదికావాలంటే బహుజనులంతా ఏకమవాలని ఆయన అన్నారు, ఈ నెల మే 7న తెలంగాణ భరోసా సభకు రానున్న బిఎస్పి జాతీయ అధ్యక్షురాలు బెహన్ కుమారి మాయవతి వస్తున్నారని చేవెళ్ల నియోజకవర్గంలోని ప్రతి గడపకి తెలిసేలా గోడపోస్టర్‌ను విడుదల చేస్తున్నామన్నారు, బంధి అయిన తెలంగాణ అందరిచేతుల్లోకి రావాలంటే ఊరురా బహుజనులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు, బహుజనులు అగ్రవర్ణాల్లో ఉన్న పేదలు, మేధావులు ప్రతి ఒక్కరు హైద్రాబాద్ రంగారెడ్డి, వేధికగా జరుగనున్న తెలంగాణ భరోసా సభకు వేలాదిగా తరలిరావాలని విజయ్‌ార్య పిలుపునిచ్చారు, ఈ నిచమైన ప్రభుత్వాలను గద్దెదించే వరకు బిఎస్పి పార్టీ ప్రజల కోసం పనిచేస్తుందని తెలిపారు, అనంతరం గోడ పోస్టర్‌ను రిలీజ్ చేశారు, బిఎస్పి కార్యాకర్తలు మొయినాబాద్ మండలంలోని అజీజ్‌నగర్, హిమాయత్‌నగర్ చౌరస్తానుండి, మండలంలోని ప్రతి గ్రామంలో గోడపోస్టర్‌ను అంటించారు, కార్యక్రమంలో బిఎస్పి చేవెళ్ల నియోజకవర్గ అధ్యక్షలు చందు, ఉపాధ్యక్షులు రాజమహేంద్రవర్మ, అబ్రహామ్‌లింకన్, క్రరె శ్రీశైలం, ఆలూరి రాములు, మొయినాబాద్ మండల బిఎస్పి పార్టీ నాయకులు దర్గ ప్రసాద్, పాల్గోన్నారు.

## గుండెపోటు గురై వీరన్నపల్లి వార్డు సభ్యుడు మృతి

**-పరామర్శించిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జడ్పీటిసి వెంకటేష్**



మృతుడి పార్థవదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ, జడ్పిటిసి

**తలకొండపల్లి మే5,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని వీరన్నపల్లి గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు బెక్కరి లక్ష్మారెడ్డి (54) గుండెపోటు గురై ఆకస్మికంగా మృతిచెందాడు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం వీరన్నపల్లి గ్రామంలో ఉండే బెక్కరి లక్ష్మారెడ్డి అకస్మాత్తుగా గురువారం అనారోగ్యాన్ని గురికావడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. అనంతరం చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడు. మృతునికి కుమారుడు ,కూతురు ఉన్నారు. చిన్న వయసులో లక్ష్మారెడ్డి మృతి చెందాడం పట్ల గ్రామస్తులు కన్నీరుమున్నీరు అయ్యారు. మృతుని కుటుంబ సభ్యులను మహబుబ్ నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి, జట్పిటిసి ఉప్పల వెంకటేష్‌లు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....అశోక్ రెడ్డి మృతి చెందాడం కుటుంబానికి తీరని లోటు అన్నారు. పరామర్శించిన వారిలో తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్, ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్, మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిపి లక్ష్మీదేవి, రఘురాం, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు డేవిడ్, సర్పంచ్ నాగమణి, లింగం గౌడ్, రైతు కమిటీ అధ్యక్షుడు ,రేణురెడ్డి, నాయకులు రఘుపతిరెడ్డి, తదితరులు ఉన్నారు.

**లక్ష్మీ నరసింహస్వామి ఆలయ పోస్టర్ విడుదల**

తలకొండపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ప్రారంభోత్సవ పోస్టర్‌ను మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆవిష్కరించారు. ఈ నెల 10న ప్రారంభోత్సవం జరుపుకుంటున్నందున భక్తులు అధిఖ సంఖ్యలో హాజరుకావాలని పోస్టర్ ఆవిష్కరించారు. తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన సొంత డబ్బులతో లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ, ఆంజనేయస్వామి దేవాలయాలను నిర్మించారు. ఈనెల 10న ప్రారంభోత్సవానికి భక్తులు మండల ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్, సర్పంచ్ లలిత జ్యోతయ్య, పడకల్ చెవిటి విజయకుమార్, పోతుగంటి మల్లేష్, ఫ్రెండ్స్ యూత్ నాయకులు యాదగిరి సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్, రవి, రొయ్యల యాదయ్య, తదితరులు ఉన్నారు.

## వీధి కుక్కల దాడిలో దూడ మృతి

**యాచారం, మే 5 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని నజ్దిక్ సింగారం గ్రామానికి చెందిన పుణ్యమూర్తి రాములు గేదె దూడపై వీధి కుక్కలు దాడి చేసి పీక్కు తిన్నాయి. వివరాల్లోకి వెళితే గురువారం రాత్రి రాములు పశువులను రాత్రి పశువుల పాకలో కట్టేసి వెళ్లాడు. శుక్రవారం ఉదయాన్నే వచ్చి చూడగా వీధి కుక్కలు దూడను పీక్కు తినడం చూసి గుండెలను బాదుకుంటూ భోరున విలపించాడు. పక్కనే ఉన్న రైతులు వచ్చి రాములును ఓదార్చారు. మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా అకాల వర్షాలతో నష్టపోయి రైతు భాదపడుతుంటే వీధి కుక్కలు దాడి కారణంగా మరింత ఇబ్బందులు ఎదురొ ్కంటున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి భాదిత రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రెండవ సారి గెలుపొందిన రాష్ట్ర అధ్యక్షుడిని సన్మానించిన జిల్లా టిఎన్‌జిఓస్ నాయకులు



.రాష్ట్ర అధ్యక్షునిగా,ప్రధాన కార్యదర్శిగా గెలుపొందిన వారిని సన్మానించిన మేడ్చల్ జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు రవిప్రకాశ్, పలువురు నాయకులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మే 5, ప్రభాతవార్త**
టిఎన్‌జిఓస్ రాష్ట్ర అధ్యక్షులుగా రెండవ సారి ఎన్నికైన మామిళ్ల రాజేందర్‌ను, మొదటిసారిగా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మారం జగదీశ్‌లు బాధ్యతలు చేపట్టిన సందర్భంగ మేడ్చల్ జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు రవిప్రకాశ్, పలువురు జిల్లాకు చెందిన నాయకులు కలిసి ఘనంగ సన్మానించారు. శుక్రవారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నుంచి ఆయనతో పాటు పలువురు టిఎన్‌జిఓస్ నాయకులు వెళ్లి రాష్ట్ర టిఎన్‌జిఓస్ అధ్యక్షులుగా ఎన్నికైన మామిళ్ల రాజేందర్‌ను, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మారం జగదీశ్‌లను మర్యాదపూర్వకంగ కలిసి అభినందనలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మేడ్చల్ జిల్లా నుంచి టిఎన్‌జిఓస్ కేంద్ర సంఘం కార్యవర్గసభ్యులు పాలుబాయి ఈశ్వర్, జిల్లా అసోసిషియేట్ అధ్యక్షులు శామ్యూల్‌పాల్, వైస్‌ప్రసిడెంట్ శ్రీహరి, ఇసి మెంబర్ చంద్, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షులు జేమ్స్‌దాసు, ఎక్సైజ్ శాఖ భరత్, శశికాంత్, మల్కాజ్‌గిరి యూనిట్ కార్యదర్శి రాంచందర్, కుత్బుల్లాపూర్ యూనిట్ అధ్యక్షురాలు నజీమా, అరుణ, అయేషా, జ్యోతి, సత్య జ్యోతి, రవిచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ స్కైవాక్ ప్రారంభానికి మంత్రి కెటిఆర్ వస్తే అడ్డుకుంటా : బిజెపి

**నాచారం, మే 5 ప్రభాతవార్త:**
ఉప్పల్ నియోజక వర్గం అభివృద్ధిని మంత్రి కేటీఆర్ పట్టించుకోలేదని ఉప్పల్, చిలుకానగర్ డివిజన్ల బీజేపీ అధ్యక్షులు రెడ్డిగారి దేవేందర్ రెడ్డి, గోనే శ్రీకాంత్ ముదిరాజ్ ఆరోపించారు. ఈ మేరకు ఉప్పల్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉప్పల్ అభివృద్ధికి ఎన్నో హామీలిచ్చిన మంత్రి కేటీఆర్ వాటిని అమలు చేయడంలో విఫలమయ్యారని వారు ఆరోపించారు. అందుకోసం ఉప్పల్ స్కైవాక్ ప్రారంభానికి మంత్రి కేటీఆర్ వస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు. ఉప్పల్ డిగ్రికళాశాల నిర్మాణం కాలేదని, బస్‌టర్మినల్‌కు శంకుస్థాపనలు చేసినా ఇంకా పనులు మొదలు కాలేదన్నారు. మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ప్రారంబించిన పనులే నేడు ఆరంబానికి వచ్చినవితప్పా కొత్తగా ఏమి చేయలేదన్నారు. నగరంలో ఎక్కడ చూసినా మ్యాన్‌హోల్ మరణాలు, కాలుతున్న భవనాలు, వీది కుక్కల బెడద, డ్రైనేజీ సమస్యలు, కలుషిత నీటి సమస్య వంటి ఎన్నో సమస్యలతో నగర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. వీటిని ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్, రావుల బాలకృష్ణ గౌడ్, గోనే అంజయ్య ముదిరాజ్, రేవల్లి రాజు, డప్పు దత్తసాయి, సుమాన్ నాయక్, కాసుల రామకృష్ణ గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బుక్స్ అందజేత



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
యాలాల మండలం జెక్కేపల్లి గ్రామంలో విద్యార్థులకు సమ్మర్ క్లాస్‌ల కోసం యువ నాయకుడు కుర్వ మల్లేశం నోటుబుక్స్, పెన్సిల్ తదితర సామాగ్రి అందించారు. విద్యార్థులకు ప్రోత్సాహం అందించేందుకు తన వంతు సహకారం అందిస్తానని మల్లేష్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నారాయణమ్మ, ప్రధానోపాధ్యాయులు లీలావతి, గ్రామస్తులు గణేష్, మహిపాల్, నరసింహ రెడ్డి, మల్లప్ప, మల్కాప్ప, వెంకటప్ప, రాములు పాల్గొన్నారు.

## హిందువుల మనోభావాలు దెబ్బతీసే ప్రసంగాలు తగవు

**జిల్లెడు చౌదరిగూడ, మే 05,(ప్రభాతవార్త):**
కర్ణాటక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హిందువుల మనోభావాలు దెబ్బతినేవిదంగ ప్రసంగాలు చేయడం తగదని బీజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాలచారి శుక్రవారం ఒక ప్రకటనలో పెర్కోన్నారు. ఎన్నికలలో తమ పార్టీని గెలిపిస్తే భజరంగ్‌ధళ్‌ను నిషేదిస్తాం ముస్లింలకు మతపరమైన రిజర్వేషన్‌లు ఇస్తామని కాంగ్రెస్ నాయకులు వాగ్ధానాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తీవ్రవాదులతో కుమ్మకై దేశ భక్తులను కించపరిచేవిదంగ మాట్లాడుతున్నారని ఆయన తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భూస్తాపితం కావడం ఖాయమని ఆయన తెలిపారు. హిందువుల మనోభావాలను దెబ్బతినేవిదంగ మాట్లాడితే సహించేదిలేదని ఆయన హెచ్చరించారు.

## రైతులను ఆదుకోవాలి

**-ఎంపిపి కొప్పు సుకన్యభాషా**



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి సుకన్య భాషా

**యాచారం, మే 5 ప్రభాతవార్త**
మండల పరిధిలోని చింతపట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపిపి కొప్పు సుకన్య భాషా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అకాల వర్షాలకు తడిచిన ధాన్యాన్ని ప్రభుత వ్ం కొనుగోలు చేస్తానని ఇప్పటికే ప్రకటించినందున వరి ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకువచ్చే రైతులకు మౌళిక సదుపాయాలు కల్పించే భాద్యతను ప్రభుత్వం తీసుకోవాలన్నారు. అదే విధంగా వచ్చిన వరి ధాన్యాన్ని జాగ్రత్తగా భ ద్రపరచాలని అధికారులకు ఆమె సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, సర ్పంచ్ లిక్కి సరిత పాండురంగారెడ్డి, ఎంపిటిసి తాండ్ర లక్ష్మమ్మ, ఎపీఎం సతీష్, పీఏసీఎస్ డైరెక్టర్లు, వార్డు సభ్యులు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి పేద కుటుంబానికి మంత్రి మల్లారెడ్డి అండ

**కీసర,మే5,ప్రభాతవార్తః**
ప్రతి పేద కుటుంబానికి మంత్రి మల్లారెడ్డి అండ ఎల్లప్పుడూ ఉంటుందని సర్పంచ్ నాయకపు మాధురి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జలాల్ పురం సుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కీసర గ్రామానికి చెందిన దానోల్ల గంగమ్మ, ముద్దంగుల హనుమమ్మ, వల్లపు దుర్గ, అరవేమాబుల్ మల్లమ్మలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మల్లారెడ్డి ట్రస్టు నుండి వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి 5 వేల రూపాయల చొప్పున ఆర్ధిక సమయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి తన సొంత నిధులతో పేద కుటుంబాలను ఆదుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి పేద కుటుంబాలకు మంత్రి మల్లారెడ్డి అండగా నిలబడుతానని హమీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా అధ్యక్షులు గోరంటి ప్రవీణ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చినింగణి బాలరాజు, ప్రధాన కార్యదర్శి రాగుల గణేష్, ఉపాధ్యక్షులు సుమన్, యువత అధ్యక్షులు మెట్టు పరమేష్, యువత ఉపాధ్యక్షులు బైండ్ల వెంకటేష్, బిసి సెల్ అధ్యక్షులు మంత్రాల వెంకటేష్, నాయకులు తుడుం శ్రీనివాస్, చెట్టి మధు, గుర్రం శ్రీధర్, రామారం సుజాత పాల్గొన్నారు.

**గోదుమకుంట గ్రామంలో...**

పేదలకు మల్లారెడ్డి సేవా ట్రస్టు ద్వారా ఆర్ధిక సహయం చేయడానికి ఎల్లప్పుడు ముందజంలో ఉంటుందని సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గోదుమకుంట గ్రామానికి చెందిన పొట్ట పోచయ్య, పుట్ట క్రిష్ణగౌడ్‌లు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ మేరకు సర్పంచ్ మల్లారెడ్డి సేవా ట్రస్టు ద్వారా ఒకోక్కరికి 5 వేల రూపాయల నగదు ఆర్ధిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సోమని ఆంజనేయులు, వార్డు సభ్యులు పుట్ట బాలరాజుగౌడ్, తాండూరి సంధ్య దశరథగౌడ్, మంత్రి చామకూర మల్లారెడ్డి ట్రస్టు ప్రతినిధి వేణు తదితరులు పాల్గొన్నారు.



చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న సర్పంచ్ మాధురి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి

# అవును మేము ప్రజల కోసం విశ్వాసంగా పనిచేసే కుక్కలమే

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్
- అణగదొక్కాలని చూడటం బీఆర్ఎస్ అవివేకం
- మీ అవినీతి అక్రమ ఆస్తులను బట్టబయలు చేస్తా ఖాబర్దార్
- విలేకరుల సమావేశంలో ధ్వజమెత్తిన కాంగ్రెస్ నాయకులు

**షాద్‌నగర్, మే 5, (ప్రభాతవార్త) :**
ప్రజల కోసం ప్రజా సమస్యలపై నిలదీయడానికి మేము కుక్కల్లా ప్రజలకు విశ్వసంగా పనిచేస్తామని, అంతే కాని బీరు బిర్యానీలకు అమ్ముడుపోయే ఖద్దర్ నాయకులము కాదని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ తనదైన శైలిలో అధికార బీఆర్ఎస్ పార్టీ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమేత్తారు. రాష్ట్రంలో, నియోజకవర్గంలో అధికార పార్టీ ప్రతిపక్షా పార్టీలను అనగదొక్కాలని చూస్తుందని అది వారి అవివేకమని ఆయన మండిపడ్డారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలోని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఇంటి వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబర్‌ఖాన్, బాల్‌రాజ్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు జంగా నర్సింహాయాదవ్, రాజు, జాకారం శేఖర్, ఆగీర్ రవికుమార్ గుప్త, సుదర్శన్, చంద్రపాల్‌రెడ్డి, కొమ్ముకృష్ణ తదితరులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ప్రతిపక్షాల నాయకులను కుక్కల్లా సంబోధించి మాట్లాడటంపై కాంగ్రెస్ నాయకులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మీడియాతో మాట్లాడుతూ... ప్రజా సమస్యలపై అధికార పార్టీని నిలదీస్తే వారికి మేము కుక్కల్లా కనిపిస్తున్నామా...? నోరు ఉందిగా అని ఇష్టానుసారంగా మాట్లాడటం సరికాదని, తాము వారి కన్న వంద రెట్లు అధికంగా మాట్లాడగలమని వీర్లపలిన శంకర్ అధికార బీఆర్ఎస్ పార్టీ నాయకులను హెచ్చరించారు. నియోజకవర్గంలో అధికారం అడ్డంపెట్టుకొని ఉద్యోగులను, మీడియాను భయభ్రాంతులను చేసి ఎన్ని అక్రమఆస్తులను కూడగట్టుకున్నది, ఎన్ని కుట్రలు చేస్తున్నది బట్టబయలు చేసి ప్రజలకు వివరిస్తామని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో వారి ఇండ్ల పై ఈడీ దాడులు జరగడం ఖాయమని వీర్లపల్లి శంకర్ సంచనల ఆరోపణలు చేశారు. ప్రజల సమస్యలపై నిలదీయడానికి అవసరమైతే ఇంకా మొరుగుతామని ఆయన అధికార పార్టీని హెచ్చరించారు. బీరు, బిర్యానిలు అమ్ముడు పోయే ఖద్దర్ నాయకులకు కాలం చెల్లిందని,ప్రజలే మీ పై యుద్ధం ప్రకటించడం ఖాయమని అన్నారు. తాను తలుచుకుంటే ఎంతో మందిని ఆశిగాళ్ళను.. ఊశిగాళ్లను తయారు చేస్తానని ఆయన విమర్శల వర్షం కురిపించారు.. గత ఎన్నికల కన్నా ముందు తన గ్రహచారం బాగోలేక అతన్ని ఎమ్మెల్యే చేశానని పరోక్షంగా విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి తీరుతామని, టీఆర్ఎస్ పార్టీని గద్దె దించుతానని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న వారి పరిస్థితి ఏమిటో తమకు తెలుసని ఎవరిని ఎలా బ్లాక్ మెయిల్ చేసి తమ వెంట తిప్పుకుంటున్నారో మొత్త ప్రజల ముందు ఉంచుతామని అన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అన్యాయ అక్రమాలను తప్పకుండా బయటికి తీస్తామని అన్నారు. కొంత మంది మీడియా ప్రతినిధులను కూడా బెదిరించారని, మీడియాలో కూడా తమ వార్తలను రాస్తే బెదిరిస్తున్నారని తమకు ఒక రోజు వస్తుందని ఆ రోజు తమ తడాఖా చూపిస్తామని ఆయన హెచ్చరించారు. నియోజకవర్గంలో మీడియా ప్రతినిధులు సమస్యలు వెలికితీయకుండా బెదిరింపులకు గురి చేస్తున్నారంటూ శంకర్ ప్రస్తావించడం గమనార్హం. వీలైతే రెండున్నర ఎకరాలు కొని షాద్‌నగర్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఉచిత పంపిణీ చేస్తానంటూ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. నియోజకవర్గంలో ప్రజలకు నిరుద్యోగులకు దళితులకు ఎవరికి ఏం చేశారో లెక్కలు తేల్చాలని, కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఏం చేసిందో తాము కూడా చేప్పేందుకు సిద్ధంగా ఉన్నామని, శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన సవాల్ విసిరారు. గత ఎన్నికల్లో లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కట్టకపోతే ఓట్లు అడగమని చెప్పిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే, నాయకులు అప్పుడు ఇప్పుడు ఏ మోహంతో ప్రజలను ఓట్లు అడుగుతారని ఆనాటి పత్రిక క్లిప్పింగులను మీడియాకు ప్రదర్శించారు. అదేవిధంగా సీనియర్ నాయకులు బాబర్‌ఖాన్, బాల్‌రాజ్‌గౌడ్‌లు సహితం మీడియా సమావేశంలో మాట్లాడుతూ... అధికార బీఆర్ఎస్ పార్టీ తీరును ఎండగడుతూ ప్రభుత్వ వైఫల్యాలను వివరంచారు. అధికార పార్టీని ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే బజారు కుక్కలు అనడం సిగ్గుచేటని వారి నిచమైన బుద్దిని ఇప్పటికైనా బయటపెట్టారని కాంగ్రెస్ నాయకులు ఎద్దేవా చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్, తదితరులు

# సొంత పార్టీ అభివృద్ధిపై విమర్శలా

**-మహేంద్రుడు సాధించిన ప్రగతికే రిబ్బన్ కటింగులు**
**-పరోక్షంగానైనా విమర్శిస్తే ఊరుకునేది లేదు**
**-40 ఏండ్ల పాట ప్రజలకు బోరు కొట్టేస్తోంది**
**-ఎమ్మెల్యే తీరును ఖండించిన ఎమ్మెల్సీ వర్గం**

**తాండూరు టౌన్ మే5,ప్రభాతవార్త :** సొంత పార్టీ నాయకుడు చేసిన అభివృద్ధిపై ఎమ్మెల్యే నోరుజారి విమర్శలు చేయడం ఏం పద్ధతి అని తాండూరు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి వర్గం నేతలు మండిపడ్డారు.మాజీ మంత్రి ,ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డిపై ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పరోక్షంగా విమర్శలు చేసిన వైఖరిని ఖండించారు. తాండూరు పట్టణంలోని ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి నివాసంలో మున్సి పల్ చైర్‌పర్సన్ స్వప్న పరిమళ్,బిఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు అబ్దుల్ రవూఫ్,డిసిసిబి జిల్లా డైరెక్టర్ రవీందర్ గౌడ్,బషీరాబాద్ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,మాజీ డిసిపి సభ్యులు పట్లోళ్ల నర్సింలు,కౌన్సిలర్ పట్లోళ్ల నీరజా బాల్ రెడ్డి తదితరులు విలేకరులతో మాట్లాడుతూ....ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపటిన పల్లె పల్లెకు పైలెట్,గల్లీ,గల్లీకి పైలెట్ కార్యక్రమాల్లో ఆయన ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డిపై పరోక్షంగా చేసిన వ్యాఖ్యలను ఖండించారు.ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి హాయాంలోనే తాండూరు నియోజకవర్గ అభివృద్ధి జరిగిందన్నారు.అభివృద్ధికి మహేందర్ రెడ్డి రూ.1800 కోట్లను సాధించుకవచ్చారని .ఆ నిధులతోనే తాండూరుకు బైపాస్ రోడ్డు, క్యాంపు కార్యాలయం,కొత్త మున్సిపల్ కార్యాలయం,మిషన్ భగీరథ ట్యాంకులు, కాగ్నా నదిలో చెక్ డ్యాం,కాగ్నా బ్రిడ్జి మైనార్టీలకు గురుకుల పాఠశాలలు, అన్ని వర్గాలకు గురుకుల పాఠశాలలు,బషీరాబాద్ మండలంకు రోడ్డు,కరణ్ కోట్‌కు,తట్టేపల్లికి రోడ్డు సాధించిన ఘనత మహేందర్ రెడ్డికే దక్కిందన్నారు. మంత్రి కెటిఆర్ తాండూరు మున్సిపల్‌కు ప్రకటించిన 50 కోట్లతో పట్టణంలో



రోడ్ల విస్తరణ జరిగిందన్నారు.మహేందర్ రెడ్డి సాధించిన నిధులతో చేపట్టిన ప్రగతి పనులకే రిబ్బన్ కట్ చేసి పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు.

### 40 ఏండ్ల అభివృద్ధి పాట బోరు

మాట్లాడితే సమావేశాల్లో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పాడుతున్న 40 ఏండ్లలో జరగని అభివృద్ధి చేశానని చెప్పుకుంటున్న పాట ప్రజలకు యమ బోరు కొడుతోందని విమర్శించారు.గత ఐదేళ్ల కూడా బిఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలో ఉన్న విషయాన్ని మరిచి పోయారా అని ప్రశ్నించారు.మహేందర్ రెడ్డి హయాంలో సిఎం కెసిఆర్ తాండూరుకు ఎలాంటి నిధులు ఇవ్వలేదా? ఎలాంటి అభివృద్ధి జరగలేదా అని ప్రశ్నించారు.మహేందర్ రెడ్డిపై పరోక్షంగా పొట్టోడు...బుడ్డాడు అని సంభోదిస్తూ విమర్శలు చేయడం పద్ధతి కాదన్నారు.మహేందర్ రెడ్డి గట్టోడు...మొగోడు అని అభివర్ణించారు.మళ్లీ ఎన్నికల్లో ఆయనకే ఎమ్మెల్యే టికెట్ వస్తుందని బలంగా ఆశీస్తున్నామన్నారు.అలా కాకుండా ఎమ్మెల్యే టిక్కెట్ ఎవ్వరికి వచ్చినా పనిచేస్తామని పేర్కొన్నారు.ఇలా రెచ్చగొట్టే రాజకీయాలను మానుకోవాలని సూచించారు.నోరు జారితే ఊరుకునేది లేదని,మేం కూడా అదే బాషలో ఎదుర్కొనేందుకు సిద్ధమని సవాల్ చేశారు.

### మూడేళ్ల శ్రద్ధ ఎక్కడికి పోయింది

తాండూరు మున్సిపల్ పై ఎమ్మెల్యేకు శ్రద్ధ ఇప్పుడు పట్టుకొచ్చిందా అని మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న పరిమళ్ ప్రశ్నించారు.గత మూడేళ్లలో మున్సిపల్‌లో కమిషనర్ లేకుండా చేసి అభివృద్ధిని అడ్డుకున్నారని అన్నారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న మహేందర్ రెడ్డి ఎలాంటి నీచరాజకీయాలు చేయకుండా అభివృద్ధి చేశారని అన్నారు.ప్రస్తుత ఎమ్మెల్యే మున్సిపల్‌ను అదుపులో ఉంచుకున్నారని ఆరోపించారు.అవన్నీ మానుకుని పార్టీ బలోపేతానికి పాటు పడాలని,అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.ఇలాంటి రెచ్చగొట్టే రాజకీయాలు మాని అభివృద్ధిని చేసి చూపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్,బిఆర్ఎస్ నాయకులు సాయిపూర్ బాల్ రెడ్డి,మసూద్,బంటు మల్లప్ప,సంజీవరావు,ఇందూరు ప్రకాష్,అజయ్ ప్రసాద్,కౌన్సిలర్లు ప్రవీణ్ గౌడ్,బోయరవి,బిర్కణ్ రఘు,అశోక్, బీదర్ రాజశేఖర్,కొట్ల రాజ్ కుమార్ రెడ్డి,తాండూరు ,పెద్దేముల్, బషీరాబాద్,యాలాల మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

**-మండల ఉపాధ్యక్షుడు వెంకట్ రెడ్డి**



అవుశాపూర్ గ్రామ కాంగ్రెస్ నూతన కార్యవర్గ సభ్యులతో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వెంకట్ రెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, మే 5, ప్రభాతవార్త:** గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు కృషి చేయాలని మండల పార్టీ ఉపాధ్యక్షుడు కంచర్ల వెంకట్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్‌లోని భారత్ ఫంక్షన్ హాలులో శుక్రవారం సాయంత్రం గ్రామ కాంగ్రెస్ పార్టీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేసినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్టీ సీనియర్ నాయకుడు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్‌కు పోటీగా గ్రామంలో కాంగ్రెస్ బలంగా ఉందని అన్నారు. పార్టీని బలోపేతం చేసేందుకు నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఎస్కే. సల్మాన్ ఖాన్, వర్కింగ్ ప్రెసిడెంటుగా కాసుల వెంకటేశ్ గౌడ్, ఉపాధ్యక్షులుగా పడగం నరేశ్, బిట్ల బాక్కర్, ప్రధాన కార్యదర్శిగా యు. భాను ప్రకాశ్‌గౌడ్, సంయుక్త కార్యదర్శిగా ఎండీ. యూసుఫ్, కోశాధికారిగా ఏలుసాని ఐలయ్య, కార్యవర్గ సభ్యులుగా బి. సాయి గౌడ్, కె. శ్రీను, ఎస్‌డీ. సర్దార్, టి. సోనియా నాయక్, డి. రాజు నాయక్, సిహెచ్. జంగయ్య, ఎస్‌కె. హిమయ్ తదితరులను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొట్టి అమరేందర్ రెడ్డి, కొత్త జగదీశ్, మాజీ ఎంపీటీసీ రమేశ్, మదార్, బాబా, బాస్కర్, బడేసాహెబ్, కృష్ణ, ఇబ్రహీం, జహంగీర్, ఇస్మాయి అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగు పథకం దేశానికే ఆదర్శం

**-ఎంపిపి కమ్లిమొత్యనాయక్, జడ్పీటిసి దశరథ్‌నాయక్**



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి, జడ్పీటిసిలు

**కడ్తాల్,మే 5 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం అందత్వ నిర్మూలన కొరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంతో జీవితాలకు కొత్త వెలుగు లభిస్తుందని ఈ అవకాశాన్ని సదినినియోగపరచుకోవాలని ఎంపిపి కమ్లిమొత్యనాయక్, జడ్పీటిసి దశరథ్‌నాయక్ అన్నారు. శుక్రవారం కడ్తాల్ మండలంలోని ఎక్కువయపల్లి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని కడ్తాల్ ఎంపిపి కమ్లి మొత్యనాయక్, జడ్పీటిసి దశరథ్‌నాయక్, స్థానిక సర్పంచ్ రాము సుగుణ సాయిలుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతుందని లక్షలాది మందికి తెలంగాణ ప్రభుత్వం కంటివెలుగు ద్వారా అత్యాధునిక పరికరాలను వినియోగించి నేత్ర పరీక్షలు నిర్వహిస్తుందని తెలిపారు. కంటి వెలుగు శిబిరం ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి కమ్లిమొత్యనాయక్, జడ్పీటిసి దశరథ్ నాయక్‌లు సూచించారు. కార్యక్రమంలో మండల రైతు సమన్వయ కన్వీనర్ జోగువీరయ్య, ఎంపిటిసి సభ్యురాలు ఉమావతి బుగ్గయ్యగౌడ్,వైద్య బృందం, ఆశా వర్కర్లు, అంగన్‌వాడి కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**జిల్లెడు చౌదరిగూడ, మే 05,(ప్రభాతవార్త):** ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ బాదితులకు అందజేశారు. జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గాలిగూడ గ్రామానికి చెందిన బాలమణికి ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు అయిన రూ.19వేల చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని పేద ప్రజలకు అత్యవర సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగ పడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సయ్యద్ హఫీజ్, శ్రీధర్‌రెడ్డి, నాయకులు బంగారు రాములు, వెంకటేష్, నర్సింహులు, రవియాదవ్, నర్సింగరావు, వెంకటేష్, వెంకటయ్య, రాములు, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

# శివనామ స్మరణతో మారుమోగిన గిరి ప్రదక్షిణ

**-వందలాదిగా పాల్గొన్న భక్తులు**
**-ఆధ్యాత్మిక తత్వంతో వక్తల ప్రవచనాలు**



గిరి ప్రదక్షిణ చేస్తున్న భక్తులు

**కుల్కచర్ల జూన్ 5; ప్రభాతవార్త,** గిరి ప్రదక్షిణ చేయడం వల్ల భక్తి భావంతో పాటు సర్వ పాపాలు తొలుగుతాయని రిటైర్డ్ సిఐ రామస్వామి అన్నారు.అన్నారు.గురువారం పౌర్ణమి శుభదినం సందర్భంగా వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిదిలోని బండవెల్కిచర్ల గ్రామంలో వెలిసిన శ్రీ పాంబండ రామలింగేశ్వర ఆలయ గిరి ప్రదక్షిణ ఉపాధ్యాయుడు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకశిలా పర్వతం శ్రీ పాంబండ రామలింగేశ్వర ఆలయం పవిత్ర పుణ్య క్షేత్రమని పాండవుల అజ్ఞాత వాస సమయంలో కలియుగ దైవం శ్రీరామచంద్రుడు స్వయంగా పాంబండకు చేరుకుని శివలింగాన్ని ప్రతిష్టించి పూజాదికాలు నిర్వహించడని స్థల పురాణం చెబుతున్నదని ఇక్కడ ఉండే కోనేరు శివలింగం అభిషేకం కోసం శ్రీరాముడు రాతి కొండలోకి తన బాణాన్ని సంధించి నీటిని తీశాడని అదే ఇప్పుడు జీవ కోనేరుగా ప్రసిద్ధి చెందిందని శ్రీరాముడు నడయాడిన పాంబండ గిరి ప్రదక్షిన చేయడం భక్తులకు వరం అని వారు తెలిపారు.భక్తులు బ్రహ్మోత్సవ సమయంలో వివిద రాష్ట్రాల నుండి తరలివచ్చి పునీతులు అవుతారని అటువంటిది ఆలయ సమీపంలోనే తిరుగాడడం పూర్వజన్మ సుకృతమని తెలిపారు. ఈ గిరి ప్రదక్షిణ నిర్విరామంగా ప్రతి పౌర్ణమి రోజున నిర్వహిస్తున్నామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.దైవ కార్యాన్ని పవిత్రంగా నిర్వహిస్తే గిరి ప్రదక్షిణకు ముందు తరువాతలా భక్తి బావాలు పెంపొందుతాయని తెలిపారు.పాంబండలో పవిత్ర మనసుతో పరిశీలిస్తే శ్రీరామనాథం వినిపిస్తుందని స్వామి దర్శనం,గిరి ప్రదక్షిణం హిందూ సంప్రదాయాలని హిందూ సమాజం ఏకతాటిపై నిలిచి లక్షలాది మంది భక్తుల గిరి ప్రదక్షిణగా చరిత్రలో నిలిచి పోవాలని ఆయన తెలిపారు.గిరి ప్రదక్షిణ అనేది ఆధ్యాత్మిక కార్యక్రమమే కాకుండా యాంత్రిక జీవన గమనంలో మనిషి నడకను మరిచి సమయాభావాన్ని అదిగమించాలనే ఆతృతలో శరీరీనికి అలసట లేక రోగాల బారిన పడుతున్నారని నెలకు ఒకసారి గిరి ప్రదక్షిణ వల్ల శరీరానికి ఉపశమనం కలుగతుందని ఆయన తెలిపారు. అనంతరం ఆలయం ఆవరణలో కామునిపల్లి వెంకట్‌రెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యువ పారిశ్రామికవేత్త బొలుసని శ్రీధర్‌రెడ్డి,గాదె మహిపాల్ ముదిరాజ్,హిందూ ఉత్సవ సమితి సభ్యులు గుండుమల్ల బుచ్చిలింగం, రాజేశ్వర్, చంద్రకాంత్,నరసింహారెడ్డి,ఇప్పపల్లి శంకర్,పగిడాల నర్సిములు,ఆలయ కమిటి సభ్యులు,వివిద గ్రామాలకు చెందిన హిందూ భంధువులు,భక్తులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి అడ్డ దమ్మాయిగూడ మున్సిపాలిటీ గడ్డ

**-వర్క్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మణ్‌ని విధుల్లో నుంచి తొలగించాలి**
**-మున్సిపాలిటీలో 4 శాతం కమీషన్ ఇవ్వనిదే పని కాదు**
**- ఐటి శాఖ మంత్రి కెటిఆర్‌కి వాట్సాప్ ద్వారా ఫిర్యాదు**



దమ్మాయిగూడ మున్సిపాలిటీ కార్యాలయం ముందు విలేఖరులతో మాట్లాడుతున్న కాంట్రాక్టర్లు

**కీసర,మే5,ప్రభాతవార్తః** అవినీతికి అడ్డాగా దమ్మాయిగూడ మున్సిపాలిటీ మారిందని దమ్మాయిగూడ మున్సిపాలటీ కార్యాలయం ముందు శుక్రవారం కాంట్రాక్టర్లు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు మాట్లాడుతూ మున్సిపాలిటీలో డిఈ సుమతి,వర్క్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మణ్‌ల అరాచకాలు చాలా మితిమీరుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కాంట్రాక్టు పనులు చేసి నెలలు గడుస్తున్నా ఎంబీ రికార్డులు చేయకుండా మా వద్ద అక్రమంగా 4 శాతం కమీషన్ వసూలు చేస్తూ మా కష్టాన్ని దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మా బిల్లులు త్వరగా ఇవ్వకుంటే మేము కుటుంబ సభ్యులతో సహ వచ్చి మున్సిపాలిటీ ముందు ఆత్మహత్య చేసుకోవడం తప్ప మేరే మార్గం లేదన్నారు.వర్క్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మణ్ చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని,5 లక్షల పని చేస్తే 3 లక్షల బిల్లు రాస్తాడని మిగితా బిల్లు రాయమని అడిగితే కమీషన్ ఇవ్వనిదే రాయడన్నారు.డిఈ సుమతి కమీషన్ ఇస్తేనే ఎంబి రికార్డు రాస్తానని మమ్మల్ని బెదిరిస్తున్నారని వాపోయారు.వర్క్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మణ్‌కి ఫోన్ పే ద్వారా చేసిన వాటిని స్క్రీన్ షాట్లతో మీడియా ముందు పెట్టారు.రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కేటీఆర్‌కి వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేశామన్నారు.మున్సిపల్ కార్యాలయంలో వర్క్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మణ్, డిఇ సుమతి ఆధ్వర్యంలో జరుగుతున్న అవినీతిని మీడియాకు తెలిపారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కాంట్రాక్టర్ల సమస్యలను పట్టించుకోని లక్ష్మణ్‌ని విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్లు రమేష్, సైదులు,చరణ్,కొమురయ్య,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తట్టెపల్లిని మండల కేంద్రంగా ప్రకటిస్తే పార్టీలకతీతంగా బిఆర్ఎస్‌ను గెలిపిస్తాం

**-మాజీ ఎంపిటిసి గేమ్యానాయక్**





రిలే నిరహార దీక్షలో పాల్గొన్న మండల సాధన సమితి సభ్యులు

**పెద్దేముల్, మే 5, ప్రభాతవార్త:** తట్టెపల్లిని మండల కేంద్రంగా ప్రకటిస్తే పార్టీలకతీతంగా బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తామని మాజీ యంపిటిసి గేమ్యానాయక్ అన్నారు. పెద్దేముల్ మండల పరిధిలోని తట్టెపల్లి చౌరాస్తాలో మండల సాధన కోసం చేస్తున్న రిలే నిరహార దీక్ష శుక్రవారంతో 29వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గేమ్యానాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో నూతన మండలాలను చేసిన ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కిందని, అందుకు తట్టెపల్లిని కూడా మండల కేంద్రంగా చేయాలని విన్నవించారు. అన్ని అర్హతలున్న తట్టెపల్లిని మండల కేంద్రంగా చేస్తే రాబోయే ఎన్నికలలో పార్టీలకతీతంగా బిఆర్ఎస్‌పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యంపిటిసి శంకర్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గోపాల్, మాజీ డైరెక్టర్ ప్రభుకుమార్, మండల సాధన సమితి సభ్యులు యేసప్ప, బక్కప్ప, దేవప్ప, పండరి, మహబూబ్, సంగప్ప,సోఫి పటేల్, ఇమ్రాన్, రాజు, ముక్తార్, అప్సర్, జహీర్, సర్దార్, సలీమా, జులేఖాబీ, లక్ష్మమ్మ, బి,బాలమ్మ, చంద్రమ్మ, రాణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**కొడంగల్,మే 5ప్రభాతవార్త** కొడంగల్ మండల సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ పాండు తెలిపారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతు ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ అధ్యక్షతన ఎంపీడీఓ సమావేశపు హాల్‌లో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న సమావేశానికి జడ్పీటీసీ,ఎంపీటీసీలు,సర్పంచ్‌లు,ప్రజాప్రతినిధులతో పాటు అన్ని శాఖల అధికారులు ఆయాశాఖలకు సంభందించిన సమగ్ర నివేదికలతో సమావేశానికి విధిగా హాజరుకావాలని కోరారు.

## ఎంసిపల్లి ఎంపిడిఓ ఆఫీస్‌ను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**-ఉపాధి పనులపై,పలు అంశాలపై ఆరా తీసిన వైనం**

**శామీర్‌పేట, మే 5, ప్రభాతవార్త** మూడుచింతలపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. శుక్రవారం మూడుచింతలపల్లి ఎంపిడిఓ ఆఫీస్‌ను ఆయన ఆకస్మికంగ సందర్శించి తనిఖీలు చేశారు. ఎంపిడిఓ ఆఫీస్‌లో రికార్డులు పరిశీలించి తనిఖీ చేసి అన్ని విషయాలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆ తరువాత ఉపాధి హామీ పనుల పనితీరుపై ఎంపిడిఓ వత్సలదేవిని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగ వివిధ అంశాలపై చర్చించి ఆమెతో ఆరా తీశారు. ఉపాధి హామీ పనులు ఎలా జరుగుతున్నాయని, ఏరకమైన పనులు చేస్తున్నారని ఆయన అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఉన్న నర్సరీలను తరుచూ సందర్శించాలని, ఏమైనా లోపాలు ఉంటే సూచనలు,సలహాలు ఇచ్చి సరిచేయాలని ఆయన ఎంపిడిఓకు సూచించారు. గ్రామ పంచాయతీలకు విద్యుత్ బిల్లులను విద్యుత్ సిబ్బంది ప్రతి నెల ఓ తేదీ అంటూ లేకుండ ఇష్టానుసారంగ ఇస్తున్నారని ఆయన దృష్టికి తెచ్చారు. గ్రామపంచాయతీలకు ప్రతి నెలలో ఏదైనా ఒక తేదీన ఇచ్చేలా తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. దీనిలో ఎంపిడిఓ వత్సలదేవి, ఉపాధి హామీ పనుల ఈసి సూర్య, టిఎ రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.



.మూడుచింతలపల్లి ఎంపిడిఓ ఆఫీస్‌ను సందర్శించి ఉపాధి హామీ పనులపై ఆరా తీస్తున్న మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య, పాల్గొన్న ఎంపిడిఓ వత్సలదేవి, తదితరులు

## నాలుగేళ్లు గడుస్తున్నా పంచాయతీ కార్యదర్శుల హామీ నెరవేర్చలేదు

**-సిపిఐ నాయకులు గంటి సురేష్**



సమ్మె నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులకు మద్దతు తెలిపిన సిపిఐ నాయకులు.

**బొంరాస్‌పేట్,మే5,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శుల శాంతియుత నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపిన తాలుక సిపిఐ నాయకులు గంటి సరేష్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులను మూడేళ్ళ ప్రోహిబిషన్ సమయంతో ఉద్యోగంలోకి తీసుకున్న ప్రభుత్వం నాలుగు సంవత్సరాలు గడుస్తున్న వారిని క్రమబద్ధీకరణ చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడంతో కార్యదర్శులకు మద్ధతుగా సమ్మె నిర్వహిస్తున్నమని అయన తెలిపారు.పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేస్తూ జీఓ విడుదల చేయాలని,గడిచిన నాలుగు సంవత్సరాల సర్వీసు కాలంగా గుర్తించాలన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్యదర్శులను క్యాడర్ స్ట్రెంత్‌నిర్ధారించి ప్రకటించాలన్నారు.కార్యదర్శులు మరణిస్తే కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని,అర్హులైన వారికి ప్రమోషన్లు కల్పించాలని కోరారు.317 జీఓ ద్వార నష్టపోయిన వారికి న్యాయం చేయాలని,బదిలీలకు అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రవికుమార్,సంపత్‌రెడ్డి, శివలింగప్ప,నక్షత్ర, శ్రావణి,ప్రభావర్,నరహరి,వీరన్న,కృష్ణగౌడ్,బసంత్‌రెడ్డి,యాదగిరి,నరేందర్,వెంకటేష్,హరీశ్వర్‌రెడ్డి,జగదీష్‌గౌడ్,వెంకటేష్,సూర్యకుమార్,మోహన్‌కుమార్,స్వాతి,శ్రీవాణి,ఆండాలు,డేవిడ్,సత్యనారాయణ,యాదయ్య,వెంకటయ్య,సిద్ధు,నాగరాజు,మహేశ్వరీ,రాజేష్,సువర్ణ,పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- రైతుబంధు మండల అధ్యక్షులు మహేందర్‌రెడ్డి**



ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన నాయకులు

**బొంరాస్‌పేట్,మే5,ప్రభాతవార్త :** ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఆదేశానుసారం శుక్రవారం నాడు బొంరాస్‌పేట్ మండల పరిధిలోని ఏర్పుమళ్ళ,నాందార్‌పూర్, కోత్తూర్,బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల రైతు బంధు అధ్యక్షులు మహేందర్‌రెడ్డి,నాయకులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు కొనుగోలు కేంద్రాలలోనే మద్దతు ధర లభిస్తుందని,ధాన్యంను సరైన తేమశాతం వచ్చే విధంగా అరబెట్టి తీసుకురావాలన్నారు.ఏ గ్రేడ్ 2060,బి గ్రేడ్ 2020 రూపాయాల మద్దతు ధర లభిస్తుందని,దళారులను నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. వర్షలకు తడిసిన ధాన్యంను కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఎవ్వరు కూడా అధైర్యపడొద్దని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి హేమీబాయి,జడ్‌పిటీసి చౌహాన్ ఆరుణదేష,పిఏసిఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి,పార్టీ అధ్యక్షులు యాదగిరి,మాజీ వైస్‌ఎంపిపి నారాయణరెడ్డి,కోత్తూర్ సర్పంచ్ మహేందర్,వెంకట్‌రెడ్డి,ఎంపిటీసిలు శ్రావణ్ గౌడ్,తిరుపతయ్య,వెంకటమ్మ,ఐకేపి సిబ్బంది సంతోష,అంజమ్మ, వసంత, కృష్ణయ్య,సుభాన్,మహిళసంఘం నాయకులు,రైతులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ పేదలకు వరం

**-ఎంపిటీసీల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్‌చారీ**



సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న వెంకటేష్‌చారీ

**పెద్దేముల్, మే 5, ప్రభాతవార్త:** సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని యంపిటీసీల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్‌చారీ అన్నారు. తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం పెద్దేముల్ మండలం గాజీపూర్ గ్రామానికి చెందిన యండి మోజిద్‌కు రూ.1 లక్షా రూపాయిలు సిఎంఆర్‌ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసారు. ఈ సందర్భంగా వెంకటేష్‌చారీ మాట్లాడుతూ పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తు సిఎం కేసిఆర్ ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని అన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి హయంలో తాండూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రోహిత్‌రెడ్డి ముందుకు వెళుతున్నారని అన్నారు. రానున్న ఎన్నికలలో ఎమ్మెల్యేగా రోహిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరప్ప, మాజీ సర్పంచ్ రవికుమార్, మండల కోఆప్షన్ సభ్యులు నసీర్, ఉప సర్పంచ్ వెంకటయ్య, గ్రామపెద్దలు శ్రీనివాస్‌రెడ్డి, హుబ్లి నరేష్, యువ నాయకులు సంగమేశ్వర్, గ్రామ కమిటి అధ్యక్షులు ముస్తఫా, రాములు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

**ఘట్‌కేసర్ రూరల్, మే 5, ప్రభాతవార్త:** మున్సిపల్‌లో ప్రజల కనీసా వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తున్నట్లు చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ 5 వ వార్డు వెంకటసాయినగర్ కాలనీలో శుక్రవారం 100 కేవీ ఫార్మర్‌ను విద్యుత్ అధికారులతో కలిసి ప్రారంభించారు. వెంకటసాయి నగర్ కాలనీలో మార్నింగ్ వాక్‌లో భాగంగా కాలనీ వాసులు విద్యుత్ సమస్యపై తన దృష్టికి తీసుకురాగా విద్యుత్ అధికారులతో మాట్లాడి నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువచ్చినా పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, విద్యుత్ ఏడీ. శ్రీనివాస్ రెడ్డి, ఏఈ. సతీశ్, మున్సిపల్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్, నాయకులు జితేందర్ నాయక్, కేఎం. రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, తిలక్ నాయక్, లక్ష్మారెడ్డి, గోవింద్ నాయక్, శ్రీధర్ గౌడ్, కె. రాములు, గణేశ్, సోమేశ్ విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.



అన్నోజిగూడ సాయినగర్ కాలనీలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి.